

సంతకాల ఫోర్జరీపై కేసు!

- గూగుల్ డేటా సెంటర్‌కు తర్లువాడలో భూ సేకరణ
- కోర్టును ఆశ్రయించిన కొంతమంది రైతులు
- 15 మందిలో కొందరి సంతకాలు ఫోర్జరీ
- పోలీసులకు ఆనందపురం తహసీల్దార్ ఫిర్యాదు

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):
ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్‌కు అవసరమైన భూ సేకరణకు అడుగులు వేగంగా పడుతున్నాయి. దీనిపై కొంతమంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. వీరిలో కొందరి సంతకాలు ఫోర్జరీ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆనందపురం తహసీల్దార్ శ్రీనుబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గూగుల్ డేటా సెంటర్‌కు తర్లువాడలో 308 ఎకరాలు భూమిని సమీకరించి అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోని 110 ఎకరాల్లో 51 మంది పట్టా రైతులు ఉండగా, మరో 100 ఎకరాలకు 88 మంది ఆక్రమణదారులున్నారు. మిగిలినది ప్రభుత్వ భూమి. పట్టా రైతుల్లో 22మంది సమ్మతి తెలియజేశారు. మిగిలిన వారిలో మరికొందరు అనుకూలంగా ఉన్నారు. సమ్మతి తెలిపిన వారికి ప్రభుత్వ పరిహారం బ్యాంకు ఖాతాలకు జమ అయిన వెంటనే వీరంతా ముందుకు వస్తారని చెబుతున్నారు. మిగిలిన వారికి మరోసారి నచ్చచెప్పాలని అధికారులు యోచిస్తున్నారు. అప్పటికీ వినకపోతే భూసేకరణ నోటిఫికేషన్ జారీచేసే యోచనలో ఉన్నారు. అన్నివిధాలా మేలైన పరిహారం ఇస్తున్నందున రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తారంటున్నారు. పరిహారం కోసం జాబితా సిద్ధంచేసిన అధికారులు బహుశా సోమ, మంగళవారాల్లో బ్యాంకుకు పంపే అవకాశం ఉంది. ఇదిలావుండగా భూములు ఇచ్చేది లేదంటూ హైకోర్టును ఆశ్రయించిన 15మంది రైతుల్లో కొందరి సంతకాలు ఫోర్జరీ జరిగాయనే విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఆనందపురం తహశీల్దారు శ్రీనుబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కోర్టులో కేసు వేసిన వారిని విచారిస్తున్నారు.

ఈ-చలాన్‌ల గందరగోళం!

ఆరునెలల కిందట కనిపించని పెండింగ్ చలాన్‌లు.. తాజాగా వెలుగులోకి

- క్లియర్ చేయాలని ఒత్తిడి
- పెండింగ్ చలాన్‌లు లేవంటున్న వాహనచోదకులు
- ఆన్‌లైన్‌లో తీసి చూపిస్తున్న పోలీసులు
- ఇప్పుడెలా కనిపిస్తున్నాయో తెలియక అయోమయం

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)
నగరంలో వాహన చోదకులకు ట్రాఫిక్ పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. కొద్దిరోజుల కిందటివరకు తమ వాహనంపై ఎలాంటి పెండింగ్ చలాన్లు లేకపోవడంతో ధీమాగా ఉన్న వాహన చోదకులకు ఇప్పుడు భారీగా పెండింగ్ చలాన్‌లు ఉన్నట్టు పోలీసులు చూపిస్తుండడంతో అవాక్కవుతున్నారు. వాహనాల తనిఖీ సమయంలో కేవలం పోలీసుల మొబైల్స్‌లోనే పెండింగ్ చలాన్లు కనిపిస్తున్నాయని, ఇప్పుడెలా అవి వచ్చాయో అర్థం కావడం లేదని వాహనదారులు వాపోతున్నారు. అన్నింటినీ చెల్లిస్తేనే వాహనాలు విడిచిపెడతామని ఒత్తిడి చేస్తుండడంతో వారంతా గగ్గోలు పెడుతున్నారు.



వాహనాల ఈ-చలాన్‌లు తనిఖీ చేస్తున్న పోలీసులు (ఫైల్ ఫొటో)


ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలకు ట్రాఫిక్ పోలీసులు ఈ చలాన్లు జారీచేస్తున్న విషయం తెలిసిందే. గతంలో ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడే వారిని పోలీసులు ఏదైనా కూడలివద్ద పట్టుకుని అక్కడికక్కడే జరిమానా విధించేవారు. టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఈ చలాన్ విధానం అమల్లోకి వచ్చింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారి ఫొటోలు పోలీసులు సెల్‌ఫోన్‌లో పోలీస్‌శాఖ నియమించిన ఏజెన్సీకి ప్రత్యేకయాప్‌లో అప్‌లోడ్‌చేస్తారు. రోడ్లపై ఉన్న సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనాలను కమాండ్ కంట్రోల్‌రూమ్ నుంచి పర్యవేక్షించి ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్‌చేస్తుంటారు.

ట్రాఫిక్ ఈ చలాన్లు జారీచేసేందుకు పోలీస్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్న ఏజెన్సీ సిబ్బంది యాప్‌ద్వారా పంపించిన ఫొటోలను పరిశీలించి, రవాణాశాఖ అందజేసిన వాహనాల డేటా ఆధారంగా వాహనం యజమాని సెల్‌ఫోన్ నంబరుకు ఉల్లంఘనకు సంబంధించిన ఫొటో, ప్రదేశం, చెల్లించాల్సిన జరిమానా ఎస్ఎంఎస్ రూపంలో పంపిస్తారు. వాహన యజమాని జరిమానా మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే చెల్లించాల్సి ఉంటుంది. దాదాపు గత పదేళ్లుగా ఇదే విధానం అమల్లో ఉంది.

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 16 నెలల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సుమారు తొమ్మిది లక్షల వాహనాలకు రూ.50 కోట్లు జరిమానా విధిస్తూ ఈ-చాలాన్లు జారీచేశారు. కాగా 16 నెలలకు ముందు విధించిన ట్రాఫిక్ ఈ-చాలాన్‌ల డేటా ఆన్‌లైన్ నుంచి మాయమైపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పడేసరికి రాష్ట్రంలో ఒక ఏజెన్సీ ట్రాఫిక్ ఈ-చాలాన్ జారీ బాధ్యతలు చూసేది. వసూళ్లలో పెద్దఎత్తున అవినీతి జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ తరువాతే పెండింగ్ ట్రాఫిక్ ఈ చలాన్ల డేటా ఆన్‌లైన్‌లో డిలీట్ అయిపోయింది. దీంతో ఆ తరువాత డేటా మాత్రమే ఆన్‌లైన్‌లో కనిపించేవి. అంతకుముందు పెండింగ్ చాలాన్‌లు ఉన్నవారికి అవి కనిపించకపోవడంతో ధీమాగా ఉన్నారు.

పాత చలాన్ల ప్రత్యక్షం

గత 16 నెలలు ముందు ఆన్‌లైన్‌లో పెండింగ్ చాలాన్ల డేటా డిలీట్ అయిపోగా, తాజాగా రెండు, మూడేళ్ల కిందట జారీ అయినవి ప్రత్యక్షమవుతున్నాయి. పోలీసులు వాహనాల తనిఖీ సమయంలో వీటిని వాహన చోదకులకు చూపించి, చెల్లించకపోతే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెండింగ్ చలాన్లు లేవని పోలీసులతో వాగ్వాదానికి దిగుతున్నారు. పోలీసులు ట్రాఫిక్ పరివాహన్ యాప్‌లో పెండింగ్ చలాన్లు చూపిస్తుండడంతో నీళ్లు నములుతున్నారు. దీనిపై ట్రాఫిక్ పోలీస్ అధికారులను వివరణ కోరగా గతంలో డిలీట్ అయిన డేటాను రికవరీ చేసి ఉంటారని చెబుతున్నారు.





ద్విచక్రవాహనానికి 2023, 2024లో జారీచేసినట్లుగా చూపిస్తున్న ఈ-చలాన్‌లు

సజావుగా సాగేనా?

రేపటి నుంచి ఏయూ దూర విద్య పరీక్షలు

- హాజరుకానున్న పది వేల మందికిపైగా విద్యార్థులు
- గతంలో అనేక చోట్ల మాస్ కాపీయింగ్ ఆరోపణలు
- ఈసారి పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు
- కొన్ని కేంద్రాలపై చర్యలు తీసుకున్న అధికారులు
- ఇప్పటికీ అనేక చోట్ల భారీగా వసూళ్లు

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):



ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం నిర్వహించే పరీక్షలపై గతంలో అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. విద్యార్థుల నుంచి భారీగా వసూలు చేసి, కొన్ని కేంద్రాల్లో మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహించినట్టు తేలింది. ఈ దశలో పలు కాలేజీలపై అధికారులు చర్యలు తీసుకున్నారు. తాజాగా ఈనెల 25 నుంచి పరీక్షలు నిర్వహించేందుకు రంగం సిద్ధమయింది. ఈసారి పకడ్బందీగా నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నా, ఇప్పటికే కొన్ని కేంద్రాల్లో మాస్‌కాపీయింగ్‌కు వీలుగా విద్యార్థుల నుంచి డబ్బులు వసూలుచేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏయూ దూరవిద్య ద్వారా బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంబీఏ, ఎంసీఏ వంటి కోర్సుల్లో బ్యాక్‌లాగ్స్ విద్యార్థులు పది వేల మందికిపైగా ఉన్నారు. వీరంతా ఈనెల 25 నుంచి జరగనున్న పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు శ్రీకాకుళం జిల్లా మందస నుంచి గుంతకల్లు వరకు 78 కేంద్రాలకు అధికారులు అనుమతి ఇచ్చారు. కాగా గతంలో కొన్ని కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ జరిగిందనే ఆరోపణలు వినిపించాయి. ముఖ్యంగా తాడేపల్లి, కొత్తవలస, విజయనగరం తదితర చోట్ల కొన్ని కాలేజీల్లో ఈ వ్యవహారం నడిచిందని సమాచారం. విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు వసూలుచేసి మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. తాజా పరీక్షల నేపథ్యంలో డబ్బులు చేతులుమారయని, ఇప్పటికే కొన్నిచోట్ల ఒక్కో విద్యార్థి వద్ద రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు వసూలు చేసినట్టు చెబుతున్నారు. ఈ విషయాన్ని కొందరు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో దూరవిద్య అధికారులు పరీక్షలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలు నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నారు.

వీసీ ప్రత్యేక దృష్టి

దూర విద్య పరీక్షల నిర్వహణపై ఏయూ వైస్ చాన్సలర్ జీపీ రాజశేఖర్ కూడా కీలక సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించడంతో డైరెక్టర్ అప్పలనాయుడు అబ్జర్వర్ల నియామకంలోనూ ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు సమాచారం. సాధారణంగా పరీక్షలకు ముందే ఆయా కాలేజీలకు చెందిన ప్రతినిధులు దూరవిద్య అధికారుల వద్దకు వచ్చి లాబీయింగ్ చేయడం, అబ్జర్వర్ల నియామకంలో చూసీ, చూడనట్టు వ్యవహరించేలా చేసుకోవడం పరిపాటిగా వస్తోంది. ఇటువంటి వాటికి ... మిగతా 6వ పేజీలో

అంధుల క్రికెట్‌లో మెరిసిన కరుణ

- సత్తా చాటిన సాగర్ నగర్ అంధ బాలికల పాఠశాల విద్యార్థిని
- నేపాల్‌తో జరిగిన ఫైనల్‌లో 27 బంతుల్లో 42 పరుగుల సాధన
- కరుణకుమారికి మంత్రి డోలా అభినందనలు



ప్రపంచ కప్‌తో కరుణకుమారి

సాగర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):
ప్రపంచ తొలి మహిళల అంధుల టీ-20 క్రికెట్ కప్‌ను భారత్ సాధించింది. కొలంబోలో ఆదివారం నేపాల్‌తో ఫైనల్ మ్యాచ్ జరిగింది. జట్టు సభ్యురాలు సాగర్‌నగర్ అంధబాలికల ఆశ్రమ పాఠశాల పదో తరగతి చదువుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంట్లమామిడికి చెందిన విద్యార్థిని పి.కరుణకుమారి అద్భుత ప్రతిభ కనబరిచి కేవలం 27 బంతుల్లో 42 పరుగులు సాధించి విజయంలో కీలకభూమిక పోషించింది. దీంతో ఆమెను మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. - వివరాలు స్పోర్ట్స్ పేజీలో

స్టూడెంట్ అసెంబ్లీకి ఎనిమిది మంది

నియోజక వర్గానికి ఒకరు చొప్పున ఎంపిక

- నేడు, రేపు విజయవాడలో అవగాహన
- మిగిలిన విద్యార్థులకు 26న జిల్లాలో సత్కారం



రాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):
రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న స్టూడెంట్ అసెంబ్లీకి జిల్లా నుంచి ఎనిమిది విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒకరు చొప్పున ఎంపికచేసిన జిల్లావిద్యాశాఖ, అదనంగా ఒక విద్యార్థిని ఈ బృందంలో చేర్చారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నవంబరు 26న విజయవాడలో కార్యక్రమం నిర్వహించనున్నారు.

స్టూడెంట్ అసెంబ్లీకి జిల్లాలోని పెదనరవ బీసీ గురుకులం విద్యార్థి ఎస్.లికేష్ (పదోతరగతి- పెందుర్తి నియోజకవర్గం), సింహాచలం బీసీ గురుకులం విద్యార్థి ఎస్.దుర్గారవికుమార్ (పదోతరగతి, భీమిలి అసెంబ్లీ), శ్రీకృష్ణాపురం ఎస్సీ గురుకులం విద్యార్థి (తొమ్మిదో తరగతి- విశాఖ తూర్పు), డాబాగార్డెన్స్‌లోని ఎంజీఎం ఉన్నత పాఠశాల విద్యార్థి పి.రాకేష్ (తొమ్మిదోతరగతి- విశాఖ దక్షిణ), అక్కయ్యపాలెం ఎన్జీవో కాలనీ జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థి వి.హర్షవర్ధన్ (పదోతరగతి- విశాఖ ఉత్తర), మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థి డీపీకేవీ.సతీష్ (తొమ్మిదో తరగతి- విశాఖ పశ్చిమ), నడుపూరు జడ్పీ ఉన్నత పాఠశాల ... మిగతా 6వ పేజీలో

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం

- పెందుర్తి ఆదిత్యనగర్‌లో భవన నిర్మాణం
- దువ్వాడ ఏపీఐఐసీ స్థలంలో అక్రమం
- హెచ్చరిక బోర్డు తొలగించి మరీ పనులు
- రెచ్చిపోతున్న అక్రమార్కులు



ఆదిత్యనగర్‌లోని ప్రభుత్వ స్థలంలో నిర్మాణం

పెందుర్తి/కూర్మన్నపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):
ప్రభుత్వ స్థలాం కనిపిస్తే చాలు అక్రమార్కులు వాలిపోతున్నారు. దర్జాగా ఆక్రమణలకు తెగబడుతున్నారు. తప్పుడు పత్రాలను సృష్టించి మరీ యథేచ్ఛగా పక్కా నిర్మాణాలు చేపడుతున్నారు. రెవెన్యూ అధికారులు తొలగించినా మళ్లీ అదేచోట నిర్మాణాలు సాగిస్తున్నారు. పెందుర్తి, గాజువాక మండలాల పరిధిలో ఇటీవల ఈ అక్రమాలకు అడ్డు లేకుండా పోతోంది.

పెందుర్తి ఆదిత్యనగర్ సమీపంలో వేర్వేరు సర్వే నంబర్లలో 20 ఎకరాల గెడ్డ పోరంబోకు ప్రభుత్వ భూమి ఉంది.. సమీప భూముల్లో లేఅవుట్‌లు వెలియడంతో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి స్థలాల విలువ కోట్లకు చేరింది. ఈ క్రమంలో పది ఎకరాల గెడ్డ పోరంబోకు భూమిపై ఆక్రమణదారుల కన్ను పడింది. ఇక్కడ గజం స్థలం రూ.40 వేలు పలుకుతోంది. దీంతో కొంతమంది సిండికేట్‌గా మారి ఈ భూమిని కొట్టేసేందుకు పక్కా స్కెచ్ వేశారు. ప్రభుత్వ భూమిని ఆనుకుని ఉన్న జిరాయితీ సర్వే నంబరుతో తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణలకు తెరతీశారు. ఆయా స్థలాల్లో పక్కా నిర్మాణాలు చేపట్టారు. ప్లాట్లుగా విభజించి మరీ విక్రయాలు చేసేశారు. ఫిర్యాదుల మేరకు స్పందించిన రెవెన్యూ అధికారులు ... మిగతా 6వ పేజీలో

ఐఐఎంలో కీలక శిక్షణ

- మహిళా శాస్త్రవేత్తలకు అవకాశం
- డిసెంబరు 8 నుంచి 12 వరకు నిర్వహణ
- విభిన్న అంశాలపై చర్చించనున్న నిపుణులు

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):
ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) విభిన్నమైన కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోంది. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విభిన్న రంగాల్లో వచ్చే మార్పులకు అనుగుణంగా నిపుణులకు అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే మరో విభిన్న శిక్షణ కార్యక్రమానికి వేదికగా నిలుస్తోంది.

అన్ని రంగాల్లో పోటీ పడి రాణిస్తున్న మహిళలను శక్తివంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ (డీఎస్టీ)తో కలిసి ఐఐఎం కీలక శిక్షణకు శ్రీకారం చుట్టనుంది. ఇప్పటికీ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మహిళలు అద్వితీయంగా ఎదిగేందుకు అనేక అవాంతరాలు, అడ్డంకులు సవాళ్లుగా నిలుస్తున్నాయి. వాటికి పరిష్కార మార్గాలను చూపించడంతోపాటు ఆయా రంగాల్లో మహిళలను ప్రోత్సహించేందుకు డీఎస్టీతో కలిసి శిక్షణలో మెలకువలను నేర్పించనున్నారు. ఇందులో భాగంగానే డిసెంబరు 6 నుంచి 12వ తేదీ వరకు



రెసిడెన్షియల్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించనున్నారు. నాలుగురోజులు నిర్వహించనున్న శిక్షణకు అయ్యే ఖర్చును పూర్తిగా డీఎస్టీ భరించనుంది. పాల్గొనే మహిళలకు భోజనం, వసతి సదుపాయాన్ని కల్పించనున్నారు. ప్రయాణ ఖర్చులను వారే భరించాల్సి ఉంటుంది. దేశంలోని ఏ ప్రాంతానికి చెందిన మహిళలైనా శిక్షణలో పాల్గొనే అవకాశం ఉంది.

అర్హులు వీరే

శిక్షణకు పీహెచ్‌డీ, ఎంటెక్ చదివి, పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ)లో చురుగ్గా పాల్గొంటున్న మహిళా విద్యావేత్తలు, ప్రొఫెసర్లు అర్హులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ... మిగతా 6వ పేజీలో

విగత జీవిగా..

- గల్లంతైన ఇద్దరు విద్యార్థుల్లో తీరానికి చేరిన తేజెస్ మృతదేహం
- కన్నీరుమున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు
- శ్రీఆదిత్య ఆచూకీ కోసం గాలింపు

మద్దిలపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి):
వుడా పార్కు వెనుక బీచ్‌లో శనివారం గల్లంతైన విద్యార్థి మానేపల్లి తేజెస్ మృతదేహం ఆదివారం తీరానికి కొట్టుకొచ్చింది. సముద్రంలో స్నానానికి దిగిన నలుగురిలో ఇద్దరు విద్యార్థులు తేజెస్, శ్రీఆదిత్యలు గల్లంతైన విషయం తెలిసిందే. కాగా శ్రీఆదిత్య ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. వుడా పార్క్ వద్ద లభ్యమైన తేజెస్ మృతదేహం వద్ద తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.



తీరానికి చేరిన తేజెస్ మృతదేహం వద్ద విలపిస్తున్న తండ్రి, బంధువులు



పూజలో పాల్గొన్న భక్తులు

అప్పన్నకు వైభవంగా స్వర్ణ పుష్పార్చన



స్వామివారికి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వరాహ లక్ష్మీనృసింహునికి ఆర్జిత సేవల్లో భాగంగా ఆదివారం పసిడి కుసుమార్చన వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో శోభాయమానంగా అలంకరించి వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ పద్మనిధి నుంచి పసిడి కుసుమాలు తీసి భక్తులతో స్పృశింపజేశారు. అనంతరం నారసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ అన్ని నామాలకు పసిడి కుసుమాలతో పూజలు చేశారు. తరువాత అదే వేదికపై పాంచరాత్రాగమశాస్త్ర రీతిలో నిత్య కల్యాణం నిర్వహించారు. స్వామివారికి మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

నేటి నుంచి 'రైతన్నా మీ కోసం'

భీమునిపట్నం (రూరల్), నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలో సోమవారం నుంచి ఈనెల 29వ తేదీ వరకు రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వ్యవసాయాధికారి బీఎస్ కోమలి తెలిపారు. ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎరువుల వాడకం, తక్కువ నీటితో పంటల సాగు, మార్కెట్ ఆధారిత పంటలు, పురుగు మందుల వాడకం, రబీ సీజన్‌లో పంటల సాగు, తదితర అంశాలపై కార్యక్రమంలో అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే ప్రతి రైతు సేవా కేంద్రంలో యాక్షన్ ప్లాన్ తయారు చేయడానికి కూడా ఈ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రతి గ్రామంలో రైతులతో బృందాన్ని ఏర్పాటు చేస్తామని, వారి ద్వారా రైతులకు అవసరమైన అంశాలను ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేయిస్తామని తెలిపారు.వ్యవసాయ అధికారులతో పాటు పశు సంవర్థక శాఖ, రెవెన్యూ, మత్స్యశాఖ, ప్రకృతి సేద్యం సిబ్బంది, పెరికల్చర్ ఇంజనీరింగ్ సహాయకులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

అలరించిన శాస్త్రీయ నృత్యాలు



కళాకారుల నృత్య ప్రదర్శన

మధురవాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా శిల్పారామంలో నగరానికి చెందిన సిద్ధేంద్ర యోగి నృత్యాలయం చిన్నారులు ఆదివారం పలు శాస్త్రీనృత్యాలు ప్రదర్శించారు. గణనాయక ప్రార్థనతో మొదలైన ప్రదర్శనలో మూషిక వాహన, వేయి నామాలవాడ, ప్రణవాలయం, అయిగిరి నందిని తదితర కీర్తనలకు సుముదా, మోహన, ఆశ్రిత, జశ్విత, లక్ష్మి, తదితర కళాకారులు నృత్యరీతులు సమకూర్చారు.

బీమా చెక్కులు అందజేత



దినేశ్ కుటుంబీకులకు చెక్కు అందిస్తున్న పంచకర్ల సందీప్

ఎండాడ/సాగర్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన పార్టీ కార్యకర్త గద్దిపల్లి దినేశ్ కుటుంబానికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ పంచకర్ల సందీప్ మంగళగిరిలోని కార్యాలయంలో ఆదివారం రూ. 5 లక్షల పరిహారం చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు అధ్యక్షుడు శాఖరీ శ్రీనివాస్, ఉమ్మిడి ప్రవీణ్ పాల్గొన్నారు.

సింహాచలం : జీవీఎంసీ 98వ వార్డు గాంధీనగర్‌కు చెందిన జనసేన కార్యకర్త బాడితబోయిన అప్పలస్వామి కుటుంబ సభ్యులకు కూడా పంచకర్ల సందీప్ రూ. 5 లక్షల బీమా చెక్కు అందజేశారు. అప్పలస్వామి తాటి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు జారి పడడంతో మృతి చెందాడు. ఈమేరకు మృతుడి భార్యకు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు పార్టీ అధ్యక్షుడు మజ్జి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటితో రాకపోకలకు ఇక్కట్లు

ఎండాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఎండాడ ముబారక్ కాలనీలో భవన నిర్మాణాల నుంచి వస్తున్న మురుగు నీరు మజీద్‌కి వెళ్లే మార్గంలో నిలిచిపోతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదే మార్గంలోని అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న సీతామహాలక్ష్మి ఈవిషయమై జోనల్ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేసినా..ఎవరూ పట్టించుకోవడం లేదు. మురుగు నీరు రోడ్డుపై నిలిచిపోతుండడంతో రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో పాటు దోమల వ్యాప్తి అధికమవుతున్నది.

నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం



అప్పలనాయుడును సన్మానిస్తున్న అయ్యప్ప దీక్షాపరులు

భీమునిపట్నం (రూరల్), నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన గాడు అప్పలనాయుడు (మధురవాడ)ను లక్ష్మీపురం అయ్యప్ప సేవా పీఠంలో మాలధారులు ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి పీఠం ధర్మకర్త తాతినాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో ఉన్న నాగవంశీయుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు.

రగ్గులు పంపిణీ

తగరపువలస, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978- 79లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లోని 50 మంది అనార్థులకు ఆదివారం రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డీవీ చలపతిరావు, జి. నెల్సన్, సభ్యులు సుగుణాకర్‌రావు, డి. బంగార్రాజు, పి. నాగరాజు, పంచముఖేశ్వరరావు, నాగేశ్వరరావు, అప్పలరెడ్డి పాల్గొన్నారు.



పార్కులో కనువిందు చేస్తున్న పచ్చదనం



ఓపెన్ జిమ్‌లో పరికరాలు

సుందరంగా పార్కు

- స్వతంత్రనగర్ కాలనీలో ఆకట్టుకుంటున్న ఉద్యానవనం
- ఎటు చూసినా.. పచ్చదనమే

మధురవాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని స్వతంత్ర నగర్ కాలనీ పార్కు పచ్చదనంతో స్థానికులను ఆకట్టుకుంటుంది. జీవీఎంసీ నిధులు సుమారు రూ. 2.5 కోట్లతో ఈ పార్కును ఏర్పాటు చేశారు. కొన్ని నెలలు కిందట ప్రారంభించారు. మొదటి నుంచీ సందర్శకుల తాకిడి పెరుగుతోంది. ముఖ్యంగా ఇక్కడి పచ్చదనం కనువిందు చేస్తోంది. వాకర్స్‌కు ప్రత్యేకంగా ట్రాక్ ఏర్పాటు చేశారు. నడిచి అలసిపోయిన వారు కాసేపు సేదతీరడానికి పగోడాలు నిర్మించారు. వీటిలో సందర్శకులు విశ్రాంతి తీసుకోవచ్చు. అలాగే ఓపెన్ జిమ్ పరికరాలు కూడా ఉన్నాయి. షటిల్, వాలీబాల్ కోర్టులు ఉన్నాయి. వినోద కార్యక్రమాల నిర్వహణకు ఏసీ థియేటర్ కూడా అందుబాటులో ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఈ పార్కులో ఇంకా మరికొన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. సంగీతానికి అనుగుణంగా మ్యూజిక్ వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటు చేస్తామని అప్పట్లో జీవీఎంసీ అధికారులు ప్రకటించారు. పార్కు అంతా వినిపించేలా సౌండ్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ రెండింటిని కూడా ఏర్పాటు చేయాలని సందర్శకులు కోరుతున్నారు.



వాకర్స్ విశ్రాంతి తీసుకునేందుకు పగోడా



క్రీడా మైదానం

ఎండాడలో గ్రీన్ బెల్ట్ మాయం

- భవన నిర్మాణదారులకు అడ్డాగా మారిన వైనం
- పట్టించుకోని జీవీఎంసీ అధికారులు

ఎండాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని వరహగిరినగర్, జాతీయ రహదారి మధ్య ఉన్న గ్రీన్ బెల్ట్‌ను కొందరు భవన నిర్మాణదారులు ధ్వంసం చేస్తున్నారు. మహిళా పోలీసు స్టేషన్ నుంచి ఎండాడ కూడలి సిగ్నల్ పాయింట్ వరకు జీవీఎంసీ అధికారులు గతంలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేశారు.జాతీయ రహదారిపై నడిచే వాహనాల కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటారు. కొందరు స్వార్థపరులు మొక్కలను, చెట్లను తొలగించి ఆ ప్రాంతంలో భవన నిర్మాణ సామగ్రి వేసి, అమ్మకాలు సాగిస్తున్నారు. గ్రీన్ బెల్ట్ ఉన్న ప్రాంతానికి కూత వేటు దూరంలోనే వార్డు సచివాలయం ఉంది. వీఆర్‌ఓలు, టౌన్‌ప్లానింగ్ కార్యదర్శులు నిత్యం అదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. కొన్ని నెలల క్రితం జోన్ -2 కమిషనర్ కనకమహాలక్ష్మి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ పరిశీలించి వెంటనే ఫెన్సింగ్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. కానీ ఆచరణలో చూపడం లేదు. దీంతో భవన నిర్మాణదారులు దీన్ని ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారు.



హైవే పక్కనున్న గ్రీన్ బెల్ట్ ఏరియాలో భవన నిర్మాణ సామగ్రి



భవన నిర్మాణానికి వినియోగించే డెక్కింగ్ సామగ్రి

ఘనంగా సత్యసాయి జయంత్యుత్సవం

ఆనందపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సత్యసాయి ఆదర్శ గ్రామం గొట్టిపల్లిలో సత్య సాయిబాబా శత జయంత్యుత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. సత్యసాయి ఇంటిగ్రేడ్ సేవా మందిరంలో సేవా సంస్థల ఆధ్వర్యంలో తెల్లవారుజామున నగర సంకీర్తన జరిపారు. అనంతరం ఆలయ ట్రస్టీ రాతీ, రజనీ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. సామూహిక సాయి వ్రతాలు, పల్లకి సేవ నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోరాడ నాయుడుబాబు, వెంకట నరసింహనాయుడు, జోన్ కో-ఆర్డినేటర్ సాయికుమార్, డబ్బీరు విజయ్‌కుమార్, కోరాడ తమ్మునాయుడు పాల్గొన్నారు.



ఆనందపురం : గొట్టిపల్లిలో ధ్యానం చేస్తున్న భజన మండలి సభ్యులు

పద్మనాభంలో..

పద్మనాభం రూరల్ : మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో సత్యసాయి శత జయంతి ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నగర సంకీర్తనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, బాబా సేవా సిద్ధాంతాలపై ప్రచారం చేశారు. అనంతరం 150 మంది మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే 50 మందికి భగవద్గీత పుస్తకాలు అందజేశారు. మధ్యాహ్నం వైదా గురునాథరావు భజన మండలి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కొయ్యపేట గ్రామంలోనూ బాబా శత జయంతి నిర్వహించారు.

ఇరువర్గాల కొట్లాటపై కేసు నమోదు

భీమునిపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జామియా మసీదులో ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మసీదులో శుక్రవారం సభ్యులంతా ఉండగా మసీదు పెద్ద అబ్దుల్ అన్వర్‌ను షేక్ అబ్దుల్ గని మసీదు ఆర్థిక వివరాల గురించి అడిగారు. అన్వర్ తెలిపిన వివరాల్లో లోటుపాట్లు ఉన్నాయని గని అనుమానం వ్యక్తం చేశాడు. దీంతో ఇరువర్గాల మధ్య మాటా మాటా పెరగడంతో అన్వర్, అతని ఇద్దరు కుమారులు కలిసి గనిపై దాడి చేశారు. గనికి గాయాలు కావడంతో సంగివలసలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని సీఐ తిరుమలరావు తెలిపారు.


వుడా కాలనీలో వీధి కుక్కల బెడద



మిథిలాపురి వుడా కాలనీలో వీధి కుక్కలు

మధురవాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డులోని మిథిలాపురి వుడా కాలనీలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కాలనీలో ఎక్కడికక్కడ గుంపులుగా తిరుగుతూ కనిపించిన వారిపై దాడికి పాల్పడుతున్నాయి.చీకటిపడిన తరువాత మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ద్విచక్ర వాహనదారుల వెంట పడుతుండడంతో వాటిని తప్పించుకునే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. పాత మధురవాడ మెట్ట, వాంబే కాలనీ రహదారి, దుర్గానగర్, దివ్యాంగులకాలనీ, ఆర్‌టీసీ కాలనీ, బింద్రానగర్ ప్రాంతాల్లోనూ ఈ పరిస్థితి ఉంది. ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారు వీటి వల్ల ఆందోళన చెందుతున్నారు. జీవీఎంసీ అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సందర్శకులతో భీమిలి బీచ్ కిటకిట



భీమిలి బీచ్‌లో సందర్శకులు

భీమునిపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : భీమిలి బీచ్ సందర్శకులతో ఆదివారం కిటకిటలాడింది. పిక్నిక్‌ల సీజన్ కావడంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వారు అధికంగా తరలివచ్చారు. సముద్రపు కెరటాల్లో స్నానాలు చేస్తూ.. ఇసుక తిన్నెల్లో ఆటలు ఆడుతూ సందడిగా గడిపారు. సందర్శకుల తాకిడి ఎక్కువ కావడంతో బీచ్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

ఐఐఎంలో కీలక శిక్షణ

... 5వ పేజీ తరువాయి

ప్రభుత్వరంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి, పరిశోధన, డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూషన్స్, పరిశోధన ప్రయోగశాలల్లోని శాస్త్రీయ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన మహిళలు ట్రజీబీ జీబజీట్టజౌి.జీ వెబ్‌సైట్‌లో లాగిన్ కావడం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. శిక్షణలో మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులను కీలకమైన నాయకత్వ సామర్థ్యాల తో సన్నద్ధపరచడం, స్వీయ అవగాహన, విశ్వాసం పెంపొందించేలా చూస్తారు. ఆయా అంశాలపై బృంద చర్చలను నిర్వహించనున్నారు. సవాళ్లతో కూడిన పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కొనే తీరు, ఆలోచనలు, పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించడం, వృత్తిపరమైన అడ్డంకులను సమరంగా ఎదుర్కోవడం, అభివృద్ధికి అవకాశాలుగా ఎలా మార్చుకోవాలన్న విషయాలను శిక్షణలో తెలియజేస్తారు. లింగభేదాలు, పక్షపాతాలను అధిగమించడానికి వ్యూహాలు రచించడం, పరిశోధనల్లో బృందాలను శక్తిమంతం చేయడానికి అవసరమైన నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తారు.

స్టూడెంట్ అసెంబ్లీకి ఎనిమిది మంది

... 5వ పేజీ తరువాయి

విద్యార్థి వైరిషి (ఎనిమిదో తరగతి- గాజువాక)ను ఎంపిక చేశారు. స్టాండ్‌బైగా ప్రకాశరావుపేట జీవీఎంసీ మునిసిపల్ పాఠశాల విద్యార్థి బి. ఉదయ్ తేజ (తొమ్మిదోతరగతి- విశాఖ దక్షిణ)ను పంపారు. వీరికి తోడుగా చింతలఅగ్రహారం, గోపాలపట్నం బాలుర జడ్పీ ఉన్నత పాఠశాల సోషల్‌స్టడీస్ ఉపాధ్యాయులు జి. వరహాలదొర, సరళకుమారి ఆదివారం విజయవాడ బయలుదేరారు. ఎనిమిదిమందిలో ఏడుగురు మాత్రమే స్టూడెంట్ అసెంబ్లీలో పాల్గొంటారు. పాఠశాల స్థాయి నుంచి ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. ఆ తరువాత మండలం, నియోజకవర్గం స్థాయిలో ముగ్గురు చొప్పున ఎంపిక చేసి 21 మంది పేర్లను పాఠశాల విద్యాశాఖకు పంపారు. వీరిలో ఏడుగురు, ఆ తరువాత మరొకరిని ఎంపిక చేశారు. నియోజకవ్గం నుంచి ముగ్గురు చొప్పున ఎంపిక చేసిన జాబితాలో మిగిలిన 13 మందిని ఈనెల 26వతేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో సత్కరించనున్నారు.

పవర్ లిఫ్టింగ్ కార్యవర్గంలో జిల్లావాసులకు చోటు

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షునిగా నగరానికి చెందిన మద్ది ప్రభాకరరావు, దక్షిణ భారత విభాగం ప్రధాన కార్యదర్శిగా ఇంటర్నేషనల్ రిఫరీ, పోస్టల్ శాఖ ఉద్యోగి సకల కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఆదివారం కేరళలోని అలెప్పీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వార్షిక సర్వసభ్య సమావేశంలో జరిగిన ఎన్నికలలో ఈ ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సంఘం గౌరవ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న ప్రభాకరరావు...ఫెడరేషన్‌లో పదవి దక్కించుకోవడం విశేషం. కోటేశ్వరరావు, ప్రభాకరరావుకు పదవుల పట్ల సీనియర్ పవర్ లిఫ్టర్లు, కోచ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

అంధుల మహిళా టీ 20 వరల్డ్ కప్ విజయంపై మంత్రి వీరాంజనేయస్వామి హర్షం

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) :అంధుల మహిళా టీ 20 వరల్డ్ కప్‌లో భారత జట్టు విజయం సాధించడంపై రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీలంక కొలంబోలో జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. జట్టు సభ్యుల సమష్టి కృషి, అకుంఠిత దీక్ష, పట్టుదలతో విజయం సాధించారని కొనియాడారు. ఈ మ్యాచ్‌లో 42 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖలోని ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని పంగి కరుణ కుమారికి, సహకరించిన పాఠశాల సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. కరుణ కుమారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రికెట్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి ప్రోత్సహించామన్నారు. ఈ మ్యాచ్‌లో కరుణ కుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికి గర్వకారణంగా పేర్కొన్నారు.విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందనడానికి ఇదే నిదర్శనమన్నారు.

సినీ నటుడు మోహన్‌బాబుకు గంటా అభినందన



మోహన్‌బాబును సత్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా, పక్కన హీరో రజనీకాంత్

భీమునిపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సినీ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న హీరో మోహన్‌బాబును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. మోహన్‌బాబుకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ 1975లో స్వర్గం నరకం చిత్రంతో సినీ రంగంలోకి వచ్చి 50 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో పాటు విద్యా సంస్థల ద్వారా వేలాది మంది పిల్లలను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతున్న మోహన్‌బాబు సేవలను కొనియాడారు.

పద్మనాభుని సన్నిధిలో ఎంపీ శ్రీభరత్



ఎంపీ శ్రీభరత్‌కు అనంతుని చిత్రపటాన్ని బహూకరిస్తున్న అర్చకులు

పద్మనాభం రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని అనంత పద్మనాభస్వామిని, కుంతీమాధవస్వామిని ఎంపీ శ్రీ ఎమ్. శ్రీభరత్ ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు వేదాశీర్వచనం చేశారు. అనంతరం స్థానిక నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యుడు కె.లక్ష్మీనాయుడు అనంతుని చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు కాళ్ల వెంకట సత్యనారాయణ, ఆలయ ఈవో రాజు. టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు కె. సుమంత్‌నాయుడు, బుగత రాము పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం



దువ్వాడ ఏపీఐఐసీ భూమిలో చేపట్టిన నిర్మాణంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

... 5వ పేజీ తరువాయి

ఆక్రమణలను తొలగించినా, మళ్లీ తాజాగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీనివెనుక రెవెన్యూ కింది స్థాయి సిబ్బంది, కొంతమంది అధికార పార్టీ నేతల సహకారం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సుమారు పది ఎకరాల ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతమైపోయిందని సమాచారం. తాజాగా ఇక్కడి స్థలాన్ని ఆక్రమించి వరుసగా నిర్మాణాలకు సిద్ధపడిన వైనంపై అధికారులకు ఫిర్యాదు అందింది.

బోర్డు తొలగించి మరీ నిర్మాణం

గాజువాక మండలం దువ్వాడ రైల్వే స్టేషన్ సమీప సర్వే నంబరు 133/1లో ఏపీఐఐసీకి (సుమారు 150 గజాల స్థలం ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.50 లక్షలు. ఈ స్థలాన్ని కబ్జా చేసి అక్రమార్కులు భవన నిర్మాణం చేపడుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో రెండు నెలల కొందట ఏపీఐఐసీ అధికారులు ఆ నిర్మాణంలో హెచ్చరిక బోర్డు పెట్టారు. అప్పటి నుంచి నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అయితే తాజాగా ఆ బోర్డును తొలగించి మరీ కబ్జాదారులు పక్కా నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయంపై ఏపీఐఐసీ అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సర్వే చేపడతాం

ఆదిత్యనగర్ సమీప గెడ్డ పోరంబోకు ఆక్రమణలకు సంబంధించి నిర్దిష్ట సమాచారం ఉంది. వేర్వేరు సర్వే నంబర్లలో గల ప్రభుత్వ, గెడ్డ పోరంబోకు భూములపై సర్వే చేపట్టి, పరిరక్షణలకు చర్యలు తీసుకుంటాం. హెచ్చరికబోర్డులు ఏర్పాటుచేస్తాం. ఈ భూములను ల్యాండ్‌బ్యాంకులో ఉంచి ఆక్రమణదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

- ఇంటి వెంకట అప్పారావు, తహసీల్దార్, పెందుర్తి

సజావుగా సాగేనా?

... 5వ పేజీ తరువాయి

చెక్ చెప్పేలా చర్యలు తీసుకుంటున్నారని చెబుతున్నారు. అబ్జర్వర్ల నియామకానికి సంబంధించిన వివరాలను ఎవరికీ తెలియనివ్వడం లేదు.

ముందస్తు హెచ్చరికలు జారీ..

కొన్నాళ్లుగా దూరవిద్యపై తీవ్రస్థాయి ఆరోపణలు రావడంతో ఈ పరీక్షలను అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అడ్డగోలు వ్యవహారాలకు కేంద్రంగా ఉన్న కాలేజీలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే జామిలో నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష కేంద్రాన్ని మంజూరుచేసిన కాలేజీపై అధికారులు చర్యలు తీసుకున్నారు. అక్కడ కనీసం లేకపోయినా దూరవిద్య కేంద్రాన్ని మంజూరు చేశారు. దీంతో అధికారులు ఈ కేంద్రాన్ని మార్చారు. దీంతో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నామనే సంకేతాలు పంపినట్టు అయిందని సమాచారం.

28న అథ్లెటిక్స్ మీట్ లీగ్

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28న కొమ్మాది శాప్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్సులో అండర్-14, 16 బాలికలకు స్ప్రింట్స్, డిస్కస్ త్రో, షాట్‌పుట్, జావెలెన్‌త్రో ఈవెంట్లలో పోటీలు నిర్వహించనున్నారు. ఆసక్తిగలవారు ఈనెల 27 ఉదయం 11.30 గంటలలోగా గూగుల్ డ్రైవ్ లింక్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు తెలిపారు. వివరాలకు 93962 40084, 7386458083, 9848290067 నంబర్లలో సంప్రతించాలన్నారు.

నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్లకు సన్మానం



డైరెక్టర్లుగా నియమితులైన వారికి సన్మానిస్తున్న నాగవంశం కుల సంక్షేమ సంఘ నేతలు

ఆరిలోవ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులైన పలువురు నేతలకు ఆదర్శ నగర్‌లోని కమ్యూనిటీ హాలు ఆదివారం ఘనంగా సన్మానించారు. నాగవంశం డైరెక్టరగా గాడు అప్పలనాయడు, సూరాల సత్యారావు, గాడు సన్యాసిరావు, గవర్నమెంట్ ప్లీడర్‌గా బుగత సత్యనారాయణలు నియమితులయ్యాయి. వీరికి శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి ఆ కుల పెద్దలు పలువురు అభినందనలు తెలియజేసి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాడు అప్పలనాయడు, కార్యదర్శి ముని వెంకటకృష్ణ, 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీరాజశేఖర్, పలువురు సంఘ నేతలు పాల్గొన్నారు.

అందుబాటులో భవనాలు ఉన్నా...

అద్దె కొంపల్లోనే సచివాలయాలు

» సామాజిక భవనాలు ఖాళీగా ఉన్నా పట్టించుకోని అధికారులు » ప్రజాధనం వృథాపై విమర్శలు

మద్దిలపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 22వ వార్డులో జీవీఎంసీ కమ్యూనిటీ భవనాలు ఉన్నా.. సచివాలయాలను అద్దె భవనాల్లోనే కొనసాగిస్తున్నారు. ఈ విధంగా ప్రతినెలా వేలాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వార్డులో ఏడు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో మూడు కమ్యూనిటీ భవనాల్లో ఉండగా, నాలుగింటికి అద్దె చెల్లిస్తున్నారు. రాజీవ్‌నగర్‌లో 151, రేసపువానిపాలెంలో 148, పిఠాపురం కాలనీలో 149 సచివాలయాలు కమ్యూనిటీ భవనాల్లో ఏర్పాటు చేశారు. పిఠాపురం కాలనీలో 146, నేతాజీనగర్‌లో 147, 150, 152 నంబర్ల సచివాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. జీవీఎంసీ ఆయా భవనాలకు ప్రతి నెలా రూ.వేలల్లో అద్దె చెల్లిస్తోంది. అంతేకాకుండా ఒక ప్రాంతానికి సంబంధం లేని సచివాలయాలు మరో ప్రాంతంలో ఏర్పాటు చేయడం స్థానికులకు ఇబ్బంది కలిగిస్తోంది. ఆరేళ్లుగా ప్రభుత్వ పనులకు స్థానికులు సచివాలయాలను ఆశ్రయిస్తున్నారు. అక్కడే ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కార్డులు తదితర పనులు నిర్వహిస్తున్నారు. ఒక ప్రాంతవాసులకు వేరే ప్రాంతాల్లో సచివాలయాలు ఏర్పాటు చేయడంతో వీరంతా అవస్థలు పడుతున్నారు.



నేతాజీనగర్‌లో సచివాలయాలు నిర్వహిస్తున్న అద్దె భవనం



ఖాళీగా ఉన్న జీవీఎంసీ నూతన కమ్యూనిటీ భవనం

రెండు భవనాలు ఖాళీ..

22వ వార్డులో ఇటీవల నిర్మించిన జీవీఎంసీ భవనాలు ఖాళీగా ఉన్నాయి. అందుబాటులో ఉన్న ఆయా భవనాల్లో సచివాలయాలు ఏర్పాటు చేయడానికి అధికారులు మీనమేసాలు లెక్కిస్తున్నారు.

రేసపువానిపాలెంలో రెండు అంతస్తుల భవనం, పిఠాపురం కాలనీలో రెండు అంతస్తుల భవనాలు నూతనంగా నిర్మించారు. వీటిల్లో నాలుగు సచివాలయాలు ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉన్నా అధికారులు ఆ దిశగా ఆలోచనలు చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జీవీఎంసీ భవనాలు అందుబాటులో ఉన్నా ప్రైవేటు భవనాల్లో సచివాలయాలు కొనసాగించడాన్ని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేయకుండా కమ్యూనిటీ భవనాల్లో సచివాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలి

» ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ రాహుల్ సాంక్రిత్య
» బీచ్‌రోడ్డులో త్సాహంగా మారథాన్



ఎస్‌బీఐ డెప్యూటీ జనరల్ మేనేజర్ రాహుల్ సాంక్రిత్య

బీచ్ రోడ్డు, నవంబర్ 23, (ఆంధ్రజ్యోతి) : సాగర తీరంలో ఆదివారం ఉదయం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన మారథాన్ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతీయువకులు, నేవీ ఉద్యోగులు పాల్గొన్నారు. పార్కు హోటల్ కూడలి నుంచి సాగర్ నగర్ వరకు ఈ రన్ నిర్వహించారు. 5 కె, 21 కె, 10 కె విభాగాల్లో ఈ మారథాన్ కొనసాగింది. మారథాన్‌ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ రాహుల్ సాంక్రిత్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లతో విధి నిర్వహణలో ఉద్యోగులు వ్యాయామం చేయడం లేదన్నారు. దీనివల్ల అనేక ఆరోగ్యపర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. జీవన శైలిలో ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో అనూహ్యమైన మార్పు అవసరమన్నారు. ఆరోగ్య సంరక్షణకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రయత్నం చేయడం అభినందనీయం అన్నారు. నేవీ ఉద్యోగులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత సాగర తీరానికి తరలి రావడంతో సాగర తీరం కళకళలాడింది. మారథాన్‌లో విజేతలుగా నిలిచిన వారికి అవార్డులు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ సంజిత్‌కుమార్ డెబ్‌నాత్, పీఆర్వో ఉమా మహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సందర్శకులతో కిటకిటలాడిన జూపార్కు

» 10 వేల మందికి పైగా సందర్శన » రూ.7.63 లక్షల ఆదాయం » ఇతర పార్కుల్లోనూ వనసమారాధనల సందడి



వన సమారాధనలకు తరలి వస్తున్న సందర్శకులు



జంతువుల మోటుల వద్ద ఫొటోలు తీస్తూ సందర్శకుల సందడి

ఆరిలోవ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల ఆదివారం సందర్శకులుతో కిటకిటలాడింది. ఉదయాన్నే 8 గంటల నుంచి వన సమారాధనకు బంధుమిత్రులు, కుటుంబ సమేతంగా జూ పార్కుకు సందర్శకులు చేరుకున్నారు. జనం ఎక్కువగా ఉండడంతో జూ పార్కు కిక్కిరిపోవడంతో సందర్శకులు ఎక్కడ స్థలం కనపడితే అక్కడే కూర్చొని విందుభోజనాలు చేశారు. అంతా కలసి సరదాగా ఆటలు అడుతూ పలు వినోద కార్యక్రమాలు నిర్వహిస్తూ గడిపారు. కొంతమంది సందర్శకులు ఊడల మర్రి చెట్టు వద్దకు వెళ్లి ఊడలతో ఊయల ఊగారు. మరి కొందరు జూ క్యాంటీన్ సమీపంలో గల ఎమ్యూజ్ మెంట్ పార్కు వద్దకు వెళ్లి అక్కడ పిల్లలతో జారుడు, తూగుడు బల్లలతో ఆటలు ఆడారు. దానికి సమీపంలో గల మర్రిచెట్టునకు చుట్టూ కట్టిన రచ్చబండ వద్ద కూర్చొని భోజనాలను చేశారు. ఈ సందర్భంగా జూపార్కు ఎంతో సందడిగా మారింది. సందర్శకులకు ఇబ్బంది లేకుండా జూ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

అలాగే మధురవాడ పీహెచ్‌సీ సిబ్బంది జూ పార్కుకు వచ్చిన వృద్ధులకు అవసరమైన మందులు అందజేశారు. సుమారు 10 వేల 300 మంది సందర్శకులు విచ్చేసినట్టు జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. వీరి నుంచి రూ.7,63,450లు ఆదాయం సమకూరినట్టు ఆమె వెల్లడించారు.

అలాగే కంబాలకొండ ఎకో టూరిజం పార్కు కూడా సందర్శకులతో కిటకిట లాడింది. ఈ సందర్భంగా సుమారు 800 మంది సందర్శకులు కంబా కొండ పార్కుని సందర్శించారు. వీరి నుంచి సుమారు రూ. 60 వేల ఆదాయం సమకూరిందని కంబాల కొండ అటవీ శాఖ సిబ్బంది తెలిపారు. అలాగే ముడసర్లోవ పార్కును సుమారు మూడు వేలకు పైగా సందర్శకులు సందర్శించారు. కుల, ఉద్యోగ సంఘాలు, వివిధ కాలనీ వాసుల సమారాధనలలో పార్కు కిటకిటలాడింది.

ఘనంగా సత్యసాయిబాబా

శత జయంత్యుత్సవం

ఎంవీపీ కాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ సత్యసాయి ప్రేమసదన్ మందిరంలో సాయిబాబా స్వర్ణ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర నుంచి శ్రీసత్యసాయి వ్రతాలు నిర్వహించారు. మధ్యాహ్నం పన్నెండు గంటలకు పది వేల మందికి అన్న నారాయణ సేవ పేరిట అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచి వేదం, భజనలు, జుల ఉత్సవం వంటివి నిర్వహించారు. ఆదివారం నాటి కార్యక్రమాలకు ఇండియన్ రైల్వే సీపీవో డాక్టర్ హరిప్రసాద్, మెడ్‌టెక్ జోన్ ఎండీ డాక్టర్ జితేంద్ర శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పలు ప్రాంతాల్లో ఆదివారం భగవాన్ శ్రీసత్యసాయిబాబా శత జయంత్యుత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆరిలోవలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో బాబాకు గులాబీ పూజలతో పూజలు చేపట్టారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అందరకీ పంచిపెట్టారు. భారీ అన్న సమారాధన చేపట్టారు. అధిక సంఖ్యలో సాయిభక్తులతో పాటు స్థానికులు వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయివ్రతాలను నిర్వహించారు. సాయిప్రేమ, సాయి సేవా కార్యక్రమాలు అమోఘమని భజన మండలి ప్రతినిధులు పేర్కొన్నారు.

స్టీల్‌ప్లాంటును పరిరక్షించుకోవాలి

» విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ అయోధ్యరామ్



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ ప్రతినిధులు

సిరిపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : స్టీల్‌ప్లాంటు పరిరక్షణ కోసమని చేపట్టే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ అయోధ్యరామ్ పిలుపునిచ్చారు. స్టీల్ ప్లాంటును కాపాడుకునే ఉద్దేశంతో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆదివారం పలువురు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ తులసీచందు దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి తలమానికంగా నిలిచిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిర్వీర్యం చేసేలా పాలకులు వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు. అయోధ్యరామ్ మాట్లాడుతూ కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించేలా యాజమాన్యం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకు అన్నివర్గాలు సహకరించాలని కోరారు. దీక్షలో పలువురు మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించండి : ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీ కాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : కొత్తగా వార్డు స్థాయిలో ఎన్నికైన కార్యవర్గం ప్రజల సమస్యలపై దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుసూచించారు. ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో 19వ వార్డు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం, మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సభ్యులతో వెలగపూడి ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు చోడె పట్టాభిరామ్, జాలారిపేట పెద్దలు పాల్గొన్నారు. వార్డు ఇన్‌చార్జి బాపిరాజు, అధ్యక్షులు పోలారావు, ఇతర కార్యవర్గంపాల్గొన్నారు.



ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ ప్రసాద్, పాల్గొన్న ఎస్ఐ ధనుంజయనాయుడు

ఎంవీపీ కాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు సీఐ ప్రసాద్ ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎలాంటి వివాదాల్లోకి తలదూర్చవద్దని, మళ్లీ ఏ కేసులో ఇరుక్కున్నా ఈసారి కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన వారికి రౌడీ షీటు విషయంలో పునఃపరిశీలన ఉంటుందని తెలిపారు. ఎస్ఐ ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ నుంచి చోరీ సొత్తు స్వాధీనం

ఎంవీపీ కాలనీ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికురాలి నుంచి చోరీ చేసిన ఆభరణాలను ఎంవీపీ నేర విభాగం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ .చక్రధరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

నగరంలోని నక్కవానిపాలెం ప్రాంతానికి చెందిన భరణికాన లీలావతి తన కుటుంబంతో కలిసి నిడదవోలు వెళ్లి, తిరిగి ఈ నెల 19న నగరానికి వచ్చేందుకు రాజమహేంద్రవరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద సింగిల్ డ్రైవర్ సూపర్ లగ్జరీ బస్సు ఎక్కారు. ఆ బస్సులో ప్రయాణిస్తూ మార్గంమధ్యలో నిద్రపోయారు. రాత్రి 8 గంటల సమయంలో ఆమె విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సు దిగి, తన ఇంటికి చేరుకున్నారు. మరుసటి రోజు బ్యాగులో చూడగా అందులో ఉండాల్సిన 93 గ్రాముల బంగారు ఆభరణాలు, పన్నెండు తులాల వెండి పట్టీలు, ఏటీఎం కార్డు కనిపించలేదు. ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు ప్రారంభించారు. తన ఏటీఎం నుంచి రూ.పదివేలు డ్రా చేసినట్టు ఫోన్‌కు సమాచారం వచ్చినట్టు పోలీసులకు తెలియజేయడంతో, ఏటీఎం వద్ద సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఫిర్యాది ప్రయాణించిన బస్సు డ్రైవర్ గొల్లపల్లి నాగ సూర్యవరప్రసాద్‌గా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నేరం చేసినట్టు అంగీకరించాడు. అన్నవరం సమీపంలో బస్సు ఆపిన తర్వాత ప్రయాణికులు నిద్రలో ఉన్నారని గమనించి, లీలావతి బ్యాగులోని బంగారం, వెండి తస్కరించినట్టు నిందితుడు చెప్పాడు. నిందితుడు ఆర్టీసీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నట్టు సీఐ తెలిపారు. ఎస్ఐ రవికుమార్ బృందం చురుగ్గా దర్యాప్తు నిర్వహించిందని తెలిపారు.

సినిమా గైడ్

- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి.గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య(గోపాల పట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, శరత్, రామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), సీతా రామయ్య (పరవాడ),
- **కాంత** : మెలోడి, శ్రీకన్య-2 (గాజువాక),
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : కిన్నెర(మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రండ్** :శ్రీకన్యకిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

బ్రెయిన్ స్ట్రోక్‌పై అప్రమత్తంగా ఉండాలి

» న్యూరో వాస్క్యులర్ ఇంటర్వెన్షన్ చీఫ్ డాక్టర్ శివశంకర్ దలై



అవగాహన సదస్సులో పాల్గొన్న డాక్టర్ శివశంకర్ దలై, ఇతర వైద్యులు

బీచ్ రోడ్డు, నవంబర్ 23, (ఆంధ్రజ్యోతి) : బ్రెయిన్ స్ట్రోక్‌ను త్వరగా గుర్తించడం, చికిత్స పొందడం కీలకమని న్యూరో వాస్క్యులర్ ఇంటర్వెన్షన్ చీఫ్ డాక్టర్ శివశంకర్ దలై పేర్కొన్నారు. ఆదివారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నోవాటెల్ హోటల్‌లో బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివశంకర్ దలై మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వారికి తక్షణం చికిత్స అందించడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చరు. వైద్య శాస్త్రంలో వచ్చిన ఆధునిక సాంకేతికతో బ్రెయిన్ స్ట్రోక్ చికిత్స ప్రోటోకాల్స్ మెరుగు పడ్డాయని, తద్వారా కోలుకునే అవకాశాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. కాని స్ట్రోక్ లక్షణాలు గుర్తించడమే కీలకమన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ వలన ముఖం ఒకవైపు పడిపోవడం, మాట మొద్దు బారడం లాంటివి స్ట్రోక్ సాధారణ లక్షణాలన్నారు. కానీ ఈ లక్షణాలు ఏవీ లేకుండా వచ్చే స్ట్రోక్ చాలా ప్రమాదకరమని పేర్కొన్నారు. ఇటీవల ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా బ్రెయిన్ స్ట్రోక్స్ వచ్చి ప్రాణాంతకంగా మారుతున్నాయన్నారు. సైలెంట్ స్ట్రోక్‌లను ఎవరూ గుర్తించలేరని, మెదడులోని రక్తనాళంలో అడ్డంకులు ఎప్పటికప్పుడు కణాలు చనిపోతాయని, కాని దానికి లక్షణాలు కనిపించవని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్, డాక్టర్ లిమాయ్, డాక్టర్ మాథ్యూ చరణ్, డాక్టర్ అరవింద్ వర్మ దాట్ల తదితరులు పాల్గొన్నారు.

లాసన్స్ బే పార్కులో వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు, పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు

పెదవాల్తేరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : లాసన్స్ బే కాలనీ వాకర్స్ అసోసియేషన్, మెడికవర్ ఆస్పత్రి సంయుక్త అధ్వర్యంలో ఆదివారం లాసన్స్ బే కాలనీ పార్కులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రక్తపోటు, షుగర్, బీఎంఐ, హార్ట్ చెకప్‌తో పాటు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణలో ఇలాంటి వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు బైరెడ్డి పోతన్న రెడ్డి, లాసన్స్ బే వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుగు ఆర్.దశరథరామయ్య, గౌరవాధ్యక్షుడు గోపాల్, కాకర్ల సుబ్బారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీలెఫ్ట్ రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు

ఆరిలోవ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 10వ వార్డులో గల పాత డెయిరీ ఫారం ఆదర్శనగర్ కూడలి వరకు ఫ్రీలెఫ్ట్ రోడ్డును వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు జీవీఎంసీ డీఈ వెంటకరావు తెలిపారు. జాతీయ రహదారి అథారిటీ సహకారంతో లోతుగా ఉన్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం మట్టిని నింపుతున్నామని ఆయన తెలిపారు. పాత డెయిరీ ఫారం వద్ద జీవీఎంసీ మెకానిక్ షెడ్డు నుంచి ఆదర్శనగర్ కూడలి వరకు గల 200 మీటర్ల వరకు పొడవు, 20 అడుగుల వెడల్పు మేర ఫ్రీ లెఫ్ట్ రోడ్డును వేస్తున్నట్టు ఆయన తెలిపారు. దీని వల్ల వాహనాల ట్రాఫిక్ భారం కొంత వరకు తగ్గుతుందని, ఆదర్శనగర్ వైపు వెళ్లే వాహనాలు ఈ ఫ్రీ లెఫ్ట్ నుంచి వెళ్లవచ్చని ఆయన తెలిపారు.

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 52, వంకాయలు (తెలుపు) 60, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 64, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 58, బీరకాయలు 60, ఆనపకాయ 34, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 28, క్యారెట్ 56, దొండకాయలు 60, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90,అల్లం (పాతది) 70, బరబాటి 60, ముల్లంగి 48, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 56, దోస కాయలు 34, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 36, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 34, చిలగడదుంపలు 38, కంద 50, దేముడుచిక్కుడు 80, గోరుచిక్కుడు 60, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 68, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్క కూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 22, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	103
లైవ్ ధర	123
విత్ స్కిన్	216
స్కిన్‌లెస్	226

కిక్కిరిసిన పర్యాటక ప్రాంతాలు

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) :నగర పరిధిలోని పర్యాటక ప్రాంతా లు సందర్శకులతో కిక్కిరిశాయి. కార్తీకమాసం ముగి యడం, ఆదివారం కావడంతో నగరంలోని పర్యాటక ప్రాంతాలకు సందర్శకులు భారీగా పోటెత్తారు. ప్రధానం గా జూపార్కు, కైలాసగిరి, రుషికొండ, ఆర్కేబీచ్ తదితర ప్రాంతాలకు ఉదయం నుంచే సందర్శకులు తాకిడి పెరిగింది. ముఖ్యంగా జూ పార్క్‌కు వందలాది మంది సందర్శకులు పోటెత్తారు. నగర పరిధిలోని అనేక ప్రాంతాల నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాలు నుంచి ఎంతో మంది కుటుంబ సమేతంగా తరలివచ్చారు. వీరంతా జూ పార్క్‌లో సామూహిక భోజనాలు చేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఆటలాడుతూ ఎంజాయ్ చేశారు. అలాగే, రుషికొండ, బీర్కే బీచ్‌లో సందర్శకులు పెద్ద ఎత్తున ఎంజాయ్ చేశారు. సముద్రంలో స్నానాలు చేస్తూ ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించారు. పలువురు స్నానాలు చేస్తూ ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. కైలాసగిరిపైకి సందర్శకులు పోటెత్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక వాహనాలతో తరలివచ్చిన సందర్శకులతో కైలాసగిరి కిక్కిరిసింది. పిల్లలు, పెద్దలు కైలాసగిరిపై ఉన్న గేమ్స్ జోన్‌లో ఆటలాడుతూ సందడి చేశారు.



సాగరం తీరంలో సందర్శకుల తాకిడి

పవర్ లిఫ్టింగ్ కార్యవర్గంలో జిల్లావాసులకు చోటు


కోటేశ్వరరావు (కార్యదర్శి)


ప్రభాకరరావు (ఉపాధ్యక్షుడు)

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షునిగా నగరానికి చెందిన మద్ది ప్రభాకరరావు, దక్షిణ భారత విభాగం ప్రధాన కార్యదర్శిగా ఇంటర్నేషనల్ రిఫరీ, పోస్టల్ శాఖ ఉద్యోగి సకల కోటేశ్వరరావులు నియమితులయ్యారు. ఆదివారం కేరళలోని అలెప్పీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వార్షిక సర్వసభ్య సమావేశంలో జరిగిన ఎన్నికలలో ఈ ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సంఘం గౌరవ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న ప్రభాకరరావు...ఫెడరేషన్‌లో పదవి దక్కించుకోవడం విశేషం. కొన్నేళ్లుగా పవర్ లిఫ్టింగ్ క్రీడకు విశేష సేవలందిస్తున్న కోటేశ్వరరావు, ప్రభాకరరావులకు ఫెడరేషన్‌లో పదవులు దక్కడంపై సీనియర్ పవర్ లిఫ్టర్లు, కోచ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

రూ.20 డాక్టర్ ప్రకాశరావు ఇకలేరు



అక్కయ్యపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రైల్వేన్యూకాలనీకి చెందిన రూ.20 డాక్టర్ కేఎస్ ప్రకాశరావు (85) కన్నుమూశారు. రైల్వేన్యూకాలనీ జంక్షన్ సమీపంలోని తిరుమల ఫీవర్ ఆసుపత్రి స్థాపించి తద్వారా నిరుపేదలకు నామమాత్రపు రుసుముతో 60 ఏళ్లుగా వైద్య సేవలు అందించిన పేదల వైద్యునిగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ కేఎస్ ప్రకాశరావు అనారోగ్య కారణంగా శనివారం రాత్రి ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓ కుమారుడు, కుమార్తె విశాఖలో వైద్యులుగా స్థిరపడ్డారు. ఆయన పార్థివదేహాన్ని పలువురు వైద్యులు సందర్శించి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మంచి హస్తవాసి కలిగిన వైద్యునిగా పేదలకు ప్రకాశరావు అందించిన సేవలను వైద్యులు గుర్తు చేసుకున్నారు. కొందరు పేదలు ఇక తమకు దిక్కెవరంటూ కన్నీటి పర్యంతమయ్యారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఆయన స్వగృహం నుంచి అంతిమయాత్ర ప్రారంభించి, కాన్వెంట్ జంక్షన్‌లోని శ్మశానవాటికలో సంప్రదాయ రీతిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

28న అథ్లెటిక్స్ మీట్ లీగ్

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28న కొమ్మాది శాప్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్సులో అండర్-14, 16 బాలికలకు స్ప్రింట్స్, డిస్కస్ త్రో, షాట్‌పుట్, జావెలిన్ త్రో ఈవెంట్లలో పోటీలు నిర్వహించనున్నారు. ఆసక్తిగలవారు ఈనెల 27 ఉదయం 11.30 గంటలలోగా గూగుల్ డ్రైవ్ లింక్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు తెలిపారు. వివరాలకు 93962 40084, 7386458083, 9848290067, 98480 02424 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జంతు పోషకులకు శిక్షణ


పెంపుడు కుక్కను పరీక్షిస్తున్న డాక్టర్ రంజితా తివారి

అక్కయ్యపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) :వైజాగ్ పెట్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెటర్నరీ కార్డియాలజీ, ఈసీజీ, హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన హైదరాబాద్‌కు చెందిన వెటర్నరీ కార్డియాలజీ నిపుణురాలు డాక్టర్ రంజిత తివారి మాట్లాడుతూ ప్రస్తుతం పెంపుడు జంతువుల్లో గుండె సంబంధిత వ్యాధులు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. శిక్షణ కార్యక్రమం వెటర్నరీ డాక్టర్లకు ఎంతో దోహదపడుతుందని చెప్పారు. పెట్స్‌కు మెరుగైన గుండె సంబంధిత వైద్య సేవలందించేందుకు ఇది ఒక ప్రధాన ముందడుగన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేశ్, శ్రీధర్, సురేష్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం


సంతకం చేస్తున్న స్థానికులు

అక్కయ్యపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి బానాల తరుణ్‌కుమార్ 44వ వార్డులో ఇంటింటికీ వెళ్లి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్, మల్లేశ్వరరావు, పిడుగు వెంకట్, కోలా వెంకట్, రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయ పునర్నిర్మాణానికి శుభారంభం

రూ.7 కోట్లతో నిర్మాణ పనులు


బాలాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్న ఆగమశాస్త్ర పండితులు

మహారాణిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్‌లోని కురుపాం మార్కెట్‌లో గల శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం మూలవిరాట్‌కు జీర్ణోద్ధరణ చేసి కొత్తగా ఏర్పాటు చేసిన బాలాలయంలో ప్రతిష్ఠించినట్లు దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్ తెలిపారు. సుమారు 149 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం ఇటీవల రహదారి విస్తరణలో భాగంగా ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం, పలు భాగాలు కోల్పోయింది. దీనితో ఆలయాన్ని పునర్నిర్మించాలని దేవాలయ కమిటీ నిర్ణయించింది. సుమారు రూ.7 కోట్లు వెచ్చించి ఆలయాన్ని నిర్మించాలని తీర్మానించారు. ఈ నేపథ్యంలో నగరంలోని ఆర్య వైశ్య ప్రముఖుల నుంచి విరాళాలు సేకరించారు. శని, ఆదివారాల్లో ఆలయ పనులు ప్రారంభించారు. అర్చకులు, వేద పండితులు ఆగమ శాస్త్రం ప్రకారం ముందుగా విఘ్నేశ్వరుని పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, మండపారాధన, ప్రధాన కలశారాధన, త్రిశూల పూజ, వాస్తు హోమం, వాస్తుబలి, అమ్మవారి విగ్రహారాధన క్రతువులు చేపట్టారు. అనంతరం బాలాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, ఉత్సవ విగ్రహారాధన, పూర్ణాహుతి హోమం నిర్వహించారు. పూజాది కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు


సత్యసాయి చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగిస్తున్న జేసీ మయూర్ అశోక్

మహారాణిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మనిషిగా జన్మించి మహనీయుడిగా మానవాళికి సత్యసాయి బాబా అందించిన సేవలు ఆదర్శమని, ఆయన బోధనలు ప్రపంచానికి అనుసరణీయమని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. భగవాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఆదివారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా సత్యసాయి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం సత్య సాయిబాబా చేసిన సేవలను కొనియాడారు. మానవులకు సేవ చేయటమే జీవిత పరమావధి అని చాటిచెప్పిన మహోన్నతుడు సత్యసాయి అని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ (ఏవో) పరిపాలనాధికారిణి బీవీరాణి, జె.మాధవి, కల్యాణి, జి ప్రశాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం


ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కంచె ఐలయ్య పెవర్డ్

సీతమ్మధార, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, దాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత దళిత, బహుజనులపై ఉందని ప్రొఫెసర్ కంచె ఐలయ్య పెవర్డ్ అన్నారు. రామాటాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం భీమ్‌సేన వార్ ఆధ్వర్యంలో 'ఈ రాజ్యాంగం లేకుండా భారతదేశం మనుగడ సాగిస్తుందా?' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ ఐలయ్య ప్రసంగిస్తూ దేశ ప్రజల హక్కుల రక్షణ కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని, అనేక మంది జాతీయ నాయకులు ఉన్నప్పటికీ వారెవరికీ ఆనాడు రాజ్యాంగం రాసే సత్తా లేదన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి పాలకులు రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని తెచ్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని పాలించేది నరేంద్ర మోదీ, అమిత్ షాలు కాదని అదానీ, అంబానీలేనని ఎద్దేవా చేశారు. ప్రముఖ జర్నలిస్టు తులసి చందు మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ భూములు కాజేయడానికి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్ర సాగుతోందన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ విధానాలు, మనువాదంపై అనేక మీడియాలు ప్రచారం చేస్తున్న క్రమంలో తనపై దాడులు జరుగుతున్నాయన్నారు. తనను రక్షించేది రాజ్యాంగమేననీ స్పష్టం చేశారు. భీమ్‌సేన వార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బైరి నరేష్, బహుజన కళామండలి వ్యవస్థాపకులు ఉదయ భాస్కర్, భీర రత్నకుమారి, కె.చిన్నారావు, జె.వి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నందగిరినగర్‌లో కార్డెన్ సెర్చ్


సీసీ కెమేరా ఫుటేజీని చూపుతూ ద్విచక్రవాహనదారుని ప్రశ్నిస్తున్న నాలుగో పట్టణ సీఐ ఉమాకాంత్

సీతంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధి అక్కయ్యపాలెం వద్ద గల నందగిరినగర్‌లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ దృష్ట్యా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌ను ఆదివారం నిర్వహించారు. నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ సీఐ ఉమాకాంత్ ఆధ్వర్యంలో ఎస్ఐలు వెంకటరావు, చిన్నంనాయుడు సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిలో నిశితంగా తనిఖీలు నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 10 వాహనాలను, సైలెన్సర్ సరిగా లేని మరో రెండింటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

ఎస్పీ బాలు గొంతు చలనచిత్ర రంగానికి ఓ సాధనం

- సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఏకే మొహరాణా


కొణతాల రాజును సన్మానిస్తున్న మొహరాణా, కళారంగ ప్రముఖులు

డాబాగార్డెన్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): చలనచిత్ర రంగానికి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గొంతు ఒక సాధనగా నిలుస్తోందని సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (వాల్తేర్) ఏకే మొహరాణా పేర్కొన్నారు. డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కండలి సాంస్కృతిక సంస్థ సారథ్యంలో పుండరీకుమార్ ఆధ్వర్యంలో 'మధుమాస వేళలో...మల్లెలు పూసే' పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి మూడేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రత్యేక విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొహరాణా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. బాలు గాత్రం ఎన్నో విధాలుగా మారుతుందన్నారు. శ్రావ్యమైన, కష్టతరమైన గొంతులతో పాటు వివిధ జీవులను ఆయన అనుకరించేవారని గుర్తుచేశారు. విశాఖ సాంస్కృతిక రంగానికి నిస్వార్థమైన సేవలందించిన కొణతాల రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎం.వి.రాజశేఖర్ అధ్యక్షత వహించగా, అతిథులుగా అరుణకాంత్, డీఎస్ ప్రకాశరావు, ఇందిరా పట్నాయక్‌లు మాట్లాడారు. లక్ష్మీ స్వరూప వ్యాఖ్యానంతో కడలి, వీరస్వామి గాయనీమణులు అంబికా, జ్యోతిపావని, రంజితలతో పలు బాలు గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు, కళాకారులు, గాయనీగాయకులు పాల్గొన్నారు.

అంధుల మహిళా టీ 20 వరల్డ్‌కప్ విజయంపై మంత్రి వీరాంజనేయస్వామి హర్షం

విశాఖపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : అంధుల మహిళా టీ 20 వరల్డ్ కప్‌లో భారత జట్టు విజయం సాధించడంపై రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీలంక కొలంబోలో జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. జట్టు సభ్యుల సమష్టి కృషి, అకుంఠిత దీక్ష, పట్టుదలతో విజయం సాధించారని కొనియాడారు. ఈ మ్యాచ్‌లో 42 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖలోని ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని పంగి కరుణ కుమారికి, సహకరించిన పాఠశాల సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. కరుణ కుమారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రికెట్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి ప్రోత్సహించామన్నారు. ఈ మ్యాచ్‌లో కరుణ కుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికి గర్వకారణంగా పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందనడానికి ఇదే నిదర్శనమన్నారు.

డాక్టర్ బాబ్జీకి 'మల్లెతీగ' సాహితీసేవ పురస్కారం


గణేశ్వరబాబ్జీకి పురస్కారం అందజేస్తున్న కమిలిశ్రీ

డాబాగార్డెన్స్ నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన కవి, రచయిత డా.రఘుపాత్రుని గణేశ్వరబాబ్జీ రాసిన 'అనిర్వచనీయం' కవితాగానానికి సాహితీసేవ పురస్కారం లభించింది. ఈ నెల 22, 23 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహించిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో ఆయన కవితాగానంతో మెప్పించారు. ఆయన ప్రతిభను గుర్తించి సాహితీసేవ పురస్కారం ప్రదానం చేశారు. బాబ్జీకి జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు కమిలిశ్రీ, ఇతర అతిథులు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన కలెక్టర్ జి.లక్ష్మీశ, అధ్యక్షుడు కమిలిశ్రీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ డే


విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి తదితరులు

డాబాగార్డెన్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఫిట్ ఇండియాలో భాగంగా ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ డే వేడుకలు నిర్వహించారు. కేడెట్స్‌కు రన్నింగ్, త్రోబాల్, వివిధ పోటీలు నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి, సీనియర్ అధ్యాపకురాలు టీఎంఏ హేవిదీత, ఫిజికల్ డైరెక్టర్ డా.ఆర్.కిరణ్మయి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రీడలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌పై ఆసక్తి ఉండాలన్నారు. భవిష్యత్‌లో క్రమశిక్షణ గల పౌరులుగా నిలిచేందుకు దోహదం చేస్తాయన్నారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కేడెట్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ ఫిర్యాదులతో మరమ్మతులు


మహత్‌కాలనీలో చేపడుతు న్న మరమ్మతులు

మురళీనగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉత్తర నియోజకవర్గ పరిధి వార్డుల్లో పీజీఆర్ఎస్ వినతులపై స్పందించి మరమ్మతులు చేపడుతున్నారు. గత సోమవారం 51వ వార్డు నుంచి వచ్చిన రోడ్ల మరమ్మతుల విజ్ఞాపనపై మహత్‌కాలనీలోని గ్రంథాలయం మార్గంలో దాదాపు 100 అడుగులు దెబ్బతిన్న రోడ్డును నవీకరిస్తున్నారు. సిమెంటు కాంక్రీట్‌తో ప్యాచ్‌వర్క్ చేస్తున్నారు. ప్రజల రాకపోకల ఇబ్బందులను పరిష్కరిస్తూ పనులు నిర్వహిస్తున్నట్లు వార్డు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో ఓవరాల్ చాంప్ విశాఖ


విశాఖ స్విమ్మర్లతో ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ తదితరులు

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ నిర్వహించిన 10వ రాష్ట్ర స్థాయి వింటర్ సబ్ జూనియర్, జూనియర్ బాలుర, బాలికల ఈత పోటీల్లో విశాఖ స్విమ్మర్లు ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో రెండు రోజులు జరిగిన ఈ టోర్నీలో విశాఖ స్విమ్మర్లు 18 స్వర్ణ, 28 రజత, 21 కాంస్య పతకాలతో అత్యధికంగా 329 పాయింట్లు సాధించి ఓవరాల్ చాంప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా 18 స్వర్ణ, 8 రజత, 7 కాంస్య పతకాలతో 187 పాయింట్లు సాధించి ద్వితీయ స్థానం, కృష్ణా జిల్లా 9 స్వర్ణ, 9 రజత, 12 కాంస్య పతకాలతో తృతీయ స్థానంలో నిలిచాయి. వ్యక్తిగత విభాగంలో గ్రూప్-1 బాలుర విభాగంలో సీహెచ్.గౌతమ్ (గుంటూరు), బాలికల విభాగంలో బీపీకేఎల్.ప్రీతీ (విశాఖ)...గ్రూప్-2 బాలుర విభాగంలో పి.పృథ్వీరాజ్ (ఎన్టీఆర్), బాలికల విభాగంలో యానా జైన్ (ఎన్టీఆర్)...గ్రూప్-3లో బాలుర విభాగంలో బి.స్వామినాయుడు (ఏలూరు) తలో ఐదు స్వర్ణ పతకాలతో వ్యక్తిగత చాంపియన్ టైటిల్‌ను సాధించగా, గ్రూప్-3 బాలికల విభాగంలో యమర్తి పార్థవి (కృష్ణా) నాలుగు స్వర్ణ, ఒక రజత పతకంతో వ్యక్తిగత చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ నంబరు వన్‌గా రాణిస్తున్న విశాఖ స్విమ్మర్లకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టి ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ఖ్యాతి తెస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్విమ్మింగ్ సంఘం చైర్మన్ డాక్టర్ కొంగర రవికాంత్, అధ్యక్షుడు ఎం.ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ వెంకటరామ్, కోచ్‌లు నాయుడు, శ్రీధర్, జానీ, జిల్లా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో గ్రంథాలయ నిర్మాణం


కాలనీ వాసులే నిర్మించుకుంటున్న లైబ్రరీ భవనం

మాధవధార, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఓ లైబ్రరీ కావాలని ఏళ్లతరబడి చేసుకున్న విజ్ఞాపనలు నెరవేరకపోవడంతో చివరకు స్థానిక కాలనీ పెద్దలే లైబ్రరీ నిర్మించుకుంటున్నారు. జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్‌లో 20 గజాల కాలనీ స్థలాన్ని దశాబ్దాలుగా గ్రంథాలయం కోసం కేటాయించుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ పెద్దలకు, జీవీఎంసీ వార్డు కార్పొరేటరుకు కాలనీ వాసులు లిఖిత పూర్వక వినతులు అందించినా భవన నిర్మాణానికి మోక్షం కలగలేదు. స్లాబు దశ వరకు కొన్నేళ్ల క్రితం నిర్మించుకున్న స్థానికులు మిగిలిన పనులకు జీవీఎంసీ నుంచి నిధులు వస్తాయని ఆశించినా నెరవేరలేదు. చివరకు ఇపుడు గోడల నిర్మాణం, తలుపులు, గుమ్మాలు, ఫర్నీచరు, ఎలక్ట్రిక్ పనులు కూడా కాలనీ వాసులే చందాలు పోగు చేసుకుని కొత్త లైబ్రరీ భవనం పూర్తి దశకు తీసుకొచ్చారు. కాలనీ పెద్దలు డాక్‌యార్డు సూర్యనారాయణ, గాంధీనగర్ నివాసిత సంఘం పెద్దలు దాదాపు రూ.4 లక్షల వరకు విరాళాలు పోగుచేసుకుని నిర్మాణం పూర్తి చేస్తున్నారు. పెయింటింగ్ అలంకరణలు పూర్తి చేసి కొద్ది రోజుల్లోనే ప్రారంభించనున్నట్లు కాలనీ పెద్దలు తెలిపారు.

భీమిలి బీచ్ కిటకిట

భీమునిపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : భీమిలి బీచ్ సందర్శకులతో ఆదివారం కిటకిటలాడింది. పిక్నిక్‌ల సీజన్ కావడంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వారు అధికంగా తరలివచ్చారు. సముద్రపు కెరటాల్లో స్నానాలు చేస్తూ.. ఇసుక తిన్నెల్లో ఆటలు ఆడుతూ సందడిగా గడిపారు. సందర్శకుల తాకిడి ఎక్కువ కావడంతో బీచ్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

సజావుగా సాగేనా?

... 5వ పేజీ తరువాయి

చెక్ చెప్పేలా చర్యలు తీసుకుంటున్నారని చెబుతున్నారు. అబ్జర్వర్ల నియామకానికి సంబంధించిన వివరాలను ఎవరికీ తెలియనివ్వడం లేదు.

ముందస్తు హెచ్చరికలు జారీ..

కొన్నాళ్లుగా దూరవిద్యపై తీవ్రస్థాయి ఆరోపణలు రావడంతో ఈ పరీక్షలను అధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అడ్డగోలు వ్యవహారాలకు కేంద్రంగా ఉన్న కాలేజీలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే జామిలో నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష కేంద్రాన్ని మంజూరుచేసిన కాలేజీపై అధికారులు చర్యలు తీసుకున్నారు. అక్కడ కనీసం లేకపోయినా దూరవిద్య కేంద్రాన్ని మంజూరు చేశారు. దీంతో అధికారులు ఈ కేంద్రాన్ని మార్చారు. దీంతో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నామనే సంకేతాలు పంపినట్టు అయిందని సమాచారం.

ఐఐఎంలో కీలక శిక్షణ

... 5వ పేజీ తరువాయి

ప్రభుత్వరంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి, పరిశోధన, డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూషన్స్, పరిశోధన ప్రయోగశాలల్లోని శాస్త్రీయ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన మహిళలు ట్రజీజీజచీట్రజౌ.జీ వెబ్‌సైట్‌లో లాగిన్ కావడం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. శిక్షణలో మహిళా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులను కీలకమైన నాయకత్వ సామర్థ్యాల తో సన్నద్ధపరచడం, స్వీయ అవగాహన, విశ్వాసం పెంపొందించేలా చూస్తారు. ఆయా అంశాలపై బృంద చర్చలను నిర్వహించనున్నారు. సవాళ్లతో కూడిన పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కొనే తీరు, ఆలోచనలు, పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించడం, వృత్తిపరమైన అడ్డంకులను సమర్థంగా ఎదుర్కోవడం, అభివృద్ధికి అవకాశాలుగా ఎలా మార్చుకోవాలన్న విషయాలను శిక్షణలో తెలియజేస్తారు. లింగభేదాలు, పక్షపాతాలను అధిగమించడానికి వ్యూహాలు రచించడం, పరిశోధనల్లో బృందాలను శక్తిమంతం చేయడానికి అవసరమైన నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తారు.

స్టూడెంట్ అసెంబ్లీకి ఎనిమిది మంది

... 5వ పేజీ తరువాయి

విద్యార్థి వై.రిషి(ఎనిమిదో తరగతి- గాజువాక)ను ఎంపికచేశారు. స్టాండ్‌బైగా ప్రకాశరావుపేట జీవీఎంసీ మునిసిపల్ పాఠశాల విద్యార్థి బి.ఉదయ్ తేజ (తొమ్మిదోతరగతి- విశాఖ దక్షిణ)ను పంపారు. వీరికి తోడుగా చింతలఅగ్రహారం, గోపాలపట్నం బాలుర జడ్పీ ఉన్నత పాఠశాల సోషల్‌స్టడీస్ ఉపాధ్యాయులు జి.వరహాలదొర, సరళకుమారి ఆదివారం విజయవాడ బయలుదేరారు. ఎనిమిదిమందిలో ఏడుగురు మాత్రమే స్టూడెంట్ అసెంబ్లీలో పాల్గొంటారు. పాఠశాల స్థాయి నుంచి ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. ఆ తరువాత మండలం, నియోజకవర్గం స్థాయిలో ముగ్గురు చొప్పున ఎంపికచేసి 21మంది పేర్లను పాఠశాల విద్యాశాఖకు పంపారు. వీరిలో ఏడుగురు, ఆ తరువాత మరొకరిని ఎంపికచేశారు. నియోజకవర్గం నుంచి ముగ్గురు చొప్పున ఎంపికచేసిన జాబితాలో మిగిలిన 13 మందిని ఈనెల 26వతేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో సత్కరించనున్నారు.

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం


దువ్వాడ ఏపీఐఐసీ భూమిలో చేపట్టిన నిర్మాణంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

... 5వ పేజీ తరువాయి

ఆక్రమణలను తొలగించినా, మళ్లీ తాజాగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీనివెనుక రెవెన్యూ కింది స్థాయి సిబ్బంది, కొంతమంది అధికార పార్టీ నేతల సహకారం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సుమారు పది ఎకరాల ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతమైపోయిందని సమాచారం. తాజాగా ఇక్కడి స్థలాన్ని ఆక్రమించి వరుసగా నిర్మాణాలకు సిద్ధపడిన వైనంపై అధికారులకు ఫిర్యాదు అందింది.

బోర్డు తొలగించి మరీ నిర్మాణం

గాజువాక మండలం దువ్వాడ రైల్వే స్టేషన్ సమీప సర్వే నంబరు 133/1లో ఏపీఐఐసీకి (సుమారు 150 గజాల స్థలం ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.50 లక్షలు. ఈ స్థలాన్ని కబ్జా చేసి అక్రమార్కులు భవన నిర్మాణం చేపడుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో రెండు నెలల కొందట ఏపీఐఐసీ అధికారులు ఆ నిర్మాణంలో హెచ్చరిక బోర్డు పెట్టారు. అప్పటి నుంచి నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అయితే తాజాగా ఆ బోర్డును తొలగించి మరీ కబ్జాదారులు పక్కా నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయంపై ఏపీఐఐసీ అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సర్వే చేపడతాం

ఆదిత్యనగర్ సమీప గెడ్డ పోరంబోకు ఆక్రమణలకు సంబంధించి నిర్దిష్ట సమాచారం ఉంది. వేర్వేరు సర్వే నంబర్లలో గల ప్రభుత్వ, గెడ్డ పోరంబోకు భూములపై సర్వే చేపట్టి, పరిరక్షణలకు చర్యలు తీసుకుంటాం. హెచ్చరికబోర్డులు ఏర్పాటుచేస్తాం. ఈ భూములను ల్యాండ్‌బ్యాంకులో ఉంచి ఆక్రమణదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

-ఇంటి వెంకట అప్పారావు, తహసీల్దార్, పెందుర్తి

గ్రంథాలయంలో 'చడవడం మాకిష్టం'

పెదగంట్యాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సెలవు దినాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పెదగంట్యాడ శాఖా గ్రంథాలయాధికారి పీవీ రమణ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 'చదవడం మాకిష్ట' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భగా గ్రంథాలయాధికారి మాట్లాడుతూ విజ్ఞానంతో పాటు వినోదం కలిగించే కథలు చదవడం వల్ల విద్యార్థులకు చదువు ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత, వికాసం లభిస్తుందన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. మనోజ్ ఇనస్ట్రక్టర్‌గా వ్యవహరించి విద్యార్థులకు పంచతంత్రంలోని కథలు, స్వాతంత్ర్యోద్యమ కథలు వంటిని చదివించారు.

నేడు బీసీ గేటు వద్ద భారీ ధర్నా

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : స్టీల్‌ప్లాంటులో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు, ఉక్కు నిర్వాసిత కాంట్రాక్టు కార్మికుల తొలగింపునకు నిరసనగా సోమవారం ప్లాంటు బీసీ గేటువద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్టు ఇంటక్‌కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కె.వంశీకృష్ణ తెలిపారు. నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులను తొలగించమని చెబుతూనే.. తొలగింపు చర్యలకు ఉక్కు యాజమాన్యంపాల్పడిందని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ప్రజా ప్రతినిధులను విన్నవించినప్పటికీ ఉక్కు యాజమాన్యం స్పందించలేదని తెలిపారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు ఆపేది లేదని హెచ్చరించారు.

బాధితులకు చేయూత

అగనంపూడి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు నిరుపేద కుటుంబాలు ఆదుకునేందుకు స్థానిక సర్వహిత చారిటబుల్ ట్రస్టు ముందుకొచ్చింది. ఆదివారం ఆయా కుటుంబ సభ్యులను కలిసి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, చీరలు, వంట పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ట్రస్టు ప్రతినిధులు గుదే సుశీలగజేంద్రరావు, పట్టా రామఅప్పారావు, మస్తాన్‌రెడ్డి, వానపల్లి వెంకటరమణ, శ్రీదేవి, లోకేశ్వరి, హనుమంతురావు, రాము పాల్గొన్నారు.

69వ వార్డులో సత్యసాయి శత జయంత్యుత్సవం

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మానవ సేవే- మాధవ సేవ అని చెప్పడంతో పాటు ఆచరించిన భగవాన్ సత్యసాయి సిద్ధాంతాలను అందరూ ఆచరించాలని 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. తుంగ్లాంలోని సత్యసాయి ఆధ్యాత్మిక మందిరంలో బెల్ హెచ్ పీవీపీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సత్యసాయి శత జయంతి వేడుకలను గోవిందరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధులకు గోవిందరెడ్డి దుస్తులు పంపిణీ చేసి, అనంతరం అన్న సమారాధనను ప్రారంభించారు.కార్యక్రమంలో భజన మండలి సభ్యులుచ కాలనీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, శరత్, రామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), సీతా రామయ్య (పరవాడ),
- **కాంత** : మెలోడి, శ్రీకన్య-2 (గాజువాక),
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : కిన్నెర(మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రండ్** :శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 52, వంకాయలు (తెలుపు) 60, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 64, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 58, బీరకాయలు 60, ఆనపకాయ 34, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 28, క్యారెట్ 56, దొండకాయలు 60, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 60, ముల్లంగి 48, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 56, దోస కాయలు 34, వె ల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 36, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 34, చిలగడదుంపలు 38, కంద 50, దేముడు చిక్కుడు 80, గోరు చిక్కుడు 60, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 68, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 22, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639

చికెన్ ధరలు బ్యాగ్	
రైతు ధర	103
లైవ్ ధర	123
విత్ స్కిన్	216
స్కిన్‌లెస్	226

ఉక్కు నిర్వాసిత నిరుద్యోగులకు వన్‌టైం సెటిల్‌మెంట్ చేయాలి

- కాంట్రాక్టు లేబర్ యూనియన్, నిర్వాసితుల ఐక్య సంఘం


సమావేశమైన ఉక్కు నిర్వాసితులు, నిరుద్యోగులు

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విశాఖ స్టీల్‌ప్లాంటు కోసం సర్వం కోల్పోయి నేడు దుర్భలమైన జీవనాన్ని అనుభవిస్తున్న నిర్వాసిత నిరుద్యోగులకు వన్‌టైం సెటిల్‌మెంట్ చేయాలని ఉక్కు నిర్వాసిత కాంట్రాక్టు లేబర్ యూనియన్, నిర్వాసితుల ఐక్య సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఉక్కు నిర్వాసిత నిరుద్యోగులు ఆదివారం ప్లాంట్ నెహ్రూ పార్కులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ అన్ని నిర్వాసిత గ్రామాల నుంచి 120ని కమిటీగా వేయడం జరిగిందని, వీరిలో 20 మందిని స్టీరింగ్ కమిటీగా వేయటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు నిర్వాసితులకు ఉక్కు యాజమాన్యం, ప్రభుత్వం న్యాయం చేస్తుందని వేచి చూశామని, కానీ కాలంగడిచిపోతుందే తప్ప నిర్వాసితులకు న్యాయం జరగలేదని ఆరోపించారు. ఇకపై ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డిసెంబరు 8న ఉక్కు ప్రధాన పరిపాలనా భవనం ముందు నిర్వాసితులు వారి కుటుంబ సభ్యులతో భారీ ఎత్తున ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పీతాన భాస్కరరావు, ఉమ్మడి అప్పారావు, రామకృష్ణ, సంజీవరావు, రమణ, నర్సింగరావు, దేముడు, పప్రసాద్, పెంటారావు పాల్గొన్నారు.

సత్యసాయి సేవలు నిరుపమానం

- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు
- పలు చోట్ల బాబా శత జయంత్యుత్సవాలు
- భజన మండళ్ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు


పెదగంట్యాడ : కేక్ కట్ చేస్తున్న నగర మేయర్ పీలా శ్రీనివాసరావు


కణితిలోని సత్యసాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న చింతలపూడి, కరణంరెడ్డి నరసింగరావు

పెదగంట్యాడ, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : శ్రీసత్యసాయిబాబా సేవలు మరువరానివని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 65వ వార్డు బీసీ రోడ్డు శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విలియమ్స్ గార్డెన్స్‌లో నిర్వహించిన శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సత్యసాయి ట్రస్టు ద్వారా అనేక ప్రాంతాల్లో ఆస్పత్రులు, అనేక గ్రామాలకు తాగునీటి వసతి వంటి సౌకర్యాలు కల్పించారన్నారు. ఈ సందర్భంగా పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. భజనమండలి సభ్యులు, స్థానిక యువకులు రక్తదానం చేశారు. భజనమండలి నిర్వాహకులు సీతారామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సత్యసాయి శతజయంతి కేక్‌ను మేయర్ పీలా శ్రీనివాసరావు కట్ చేశారు. అనంతరం సత్యసాయి భజన గీతాలు ఆలపించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

23 కూర్మన్నపాలెం:పి:5,6: కణితి శ్రీ భగవాన్ సత్యసాయి బాబా ఆలయంలో నారాయణ సేవలో పాల్గొన్న చింతలపూడి వెంకట రామయ్య, కరణంరెడ్డి నరసింగరావు

కూర్మన్నపాలెంలో..

కూర్మన్నపాలెం : భగవాన్ శ్రీసత్యసాయి భక్తులందరి హృదయాలల్లో కొలువై ఉన్నారని, వారి స్థితిగతులను ఎప్పటికప్పుడు చక్కదిద్దుతుంటారని, వారికి భక్తి అనే వెలుగును ప్రసాదించి సన్మార్గంలో నడిపిస్తుంటారని గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, బీజేపీ గాజువాక సమన్వయ కర్త డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావులు అన్నారు. జీవీఎంసీ 86, 87 వార్డుల్లోని వడ్లపూడి, కణితి, కూర్మన్నపాలెంలలో సత్యసాయి ధ్యాన మందిరంలో ఆదివారం నిర్వహించిన సత్యసాయిబాబా శత జయంతి వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ సేవలో పాల్గొని పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. విద్యార్థులు, గ్రామ ప్రజలు, సత్యసాయి భజన బృందం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని భజనలు, ప్రార్థనలు చేశారు. నగర సంకీర్తన, పల్లకీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో బాబా నృత్య రూపకం, కోలాటాలు జరిపించారు. కేవీకే సత్యసాయి భజన బృందం ఆధ్వర్యంలో పలు భక్తిగీతాలు, భజనలు ఆలపించారు. అనంతరం బాలవికాస్ చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలును నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో..

భగవాన్ శ్రీసత్యసాయి బాబావారి 100వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జీవీఎంసీ 70వ వార్డు ఎల్వీ నగర్‌లో భగవాన్ శ్రీసత్యసాయి బాబావారి ఆలయంలో ఆదివారం నగర సంకీర్తన, ప్రత్యేక పూజలు, అన్న సమారాదన నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు.

అగనంపూడిలోన..

అగనంపూడి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు పరిధి అగనంపూడి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా సత్యసాయి బాబా జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి ప్రతినిధి కేఎస్ఎన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్న బాబా చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రిలోని రోగులు, బాలింతలు, గర్భిణులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుబ్బారావు, గోవిందరావు, బలిరెడ్డి సత్యనారాయణ, గుదే సుశీలగజేంద్రరావు,రామన్, గిరిధర్, రవి, విజయ, సరస్వతి, శ్రీనివాసరావు, గౌతమ్, అరుణ, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మహాత్మ గాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు చిత్రా రామారావు సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు.

బాబా బోధనలు అనుసరణీయం


పుట్టపర్తిలో మాదిరి బుచ్చిరాజుపాలెంలో సత్యసాయి సమాధి నమూనాకు అలంకరణ

పెందుర్తి. నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్య సాయి బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. సుజాతనగర్‌లోని సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గల ఆనందసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ఆదివారం సత్యసాయి శతజయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ సమాజ హితమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ సేవాతత్పరులు కావాలన్న సత్యసాయి సూక్తిని అనుసరించాలన్నారు. సత్యసాయి భజన మండలి చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ట్రస్ట్ సమకూర్చిన కుట్టుయంత్రాలు, రగ్గులను నిరుపేద మహిళలు, అనాథలకు పంచకర్ల అందజేశారు. సత్యసాయి సచిత్రపటం ముందు శత వసంతాల జ్యోతులను వెలిగించారు. తొలుత వేకువజామున నగర సంకీర్తన, భజనలు నిర్వహించాక నైవేద్యాలు సమర్పించి సత్యసాయి చిత్రపటాన్ని అభిషేకించారు. అష్టలక్ష్మీ పూజలు నిర్వహించి సహస్రనామ పూజలు చేశారు. అనేక మంది సత్యసాయి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సేనాపతి వసంత శంకర్రావు, భజన మండలి గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ప్రతినిధులు జ్యోతి, బుజ్జి, ముక్క గోపి, తాతారావు, సీతారామయ్య, ప్రమీల పాల్గొన్నారు.


సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తదితరులు

వైభవంగా సత్యసాయి జయంతి వేడుకలు

వేపగుంట, ఎన్.ఎ.డి. జంక్షన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 93వ వార్డులోని ప్రహ్లాదపురం సత్యసాయి ప్రార్థనామందిరంలో సత్యసాయి శతజయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సత్యసాయి వ్రతాలు, పూజలు, నామ సంకీర్తన, 100మంది నారాయణులకు దుప్పట్ల పంపిణీ, అన్నసంతర్పణ చేశారు. జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం ఏపీఎస్ఈబీ కాలనీలో గోపాలపట్నం సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో ఘనంగా శతజయంతి వేడుకలు నిర్వహించారు. పుట్టపర్తి సాయి కుశ్వంత్‌హాల్ తరహాలో ఏర్పాటు చేసిన నమూనా అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని సత్యసాయిబాబా చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలని సూచించారు. మానవసేవయే మాధవ సేవ అంటూ సేవామార్గం గొప్పతనాన్ని చాటిచెప్పారని కొనియాడారు. వెయ్యిమందికి ఆయన దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదానాన్ని కార్పొరేటర్ బొమ్మిడి రమణ ప్రారంభించారు. 3000మందికి అన్నసంతర్పణ చేశారు. సాయంత్రం బాలవికాస్ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, డోలా ఉత్సవం నిర్వహించి, కేక్ కోశారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ జగదీష్, కె.అప్పలరాజు, ఐ.వెంకటేశ్వరరావు, ఎం.సాయిలక్ష్మి,పి.ఎల్.చైతన్య, కుమారి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కోటి సంతకాల సేకరణ

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ జిల్లా కార్యదర్శి గుడివాడ లతీశ్, వార్డు అధ్యక్షుడు సంగ్రాన నూకరాజు ఆధ్వర్యంలో ఆదివారం రామ్‌నగర్‌లో నిర్వహించిన కోటి సంతకాల సేకరణను వైసీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వరదాడ రమణ, జిలకర్ర నాగేంద్ర, సయ్యద్ హుస్సేన్, ఎన్ శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప అంబలం పూజ



ఆటోనగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 71వ వార్డు శ్రీనివాసనగర్‌లో శ్రీస్వామి అయ్యప్ప సేవా సంఘం గురుస్వాములు అదపాక వెంకట రమణ, నాగుల రవి కుమార్‌ల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. మామిడి తోరణాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారు. అరటి దొప్పలతో అంబలం నిర్మించి 18 సోపానాలను ఏర్పాటు చేసి బంతి, చామంతి, గులాబీ, లిల్లీపూలతో అలంకరించారు. కలశ పూజ నిర్వహించారు. 18 సంవత్సరాలు మాలధారణ చేసి యాత్ర చేసిన గురుస్వాములను సత్కరించారు.

రహదారి ఆక్రమణపై డిప్యూటీ డైరెక్టర్ ఆగ్రహం


రైతుబజార్‌లో రైతుల గుర్తింపు కార్డుల్ని పరిశీలిస్తున్న మార్కెటింగ్ శాఖ డీడీ శ్రీనివాస్ కిరణ్

గోపాలపట్నం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైతుబజారును మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కిరణ్ ఆదివారం సందర్శించారు. బజారులోని రైతులు, డ్వాక్రా వర్తకులు విక్రయిస్తున్న కూరగాయల్ని పరిశీలించారు. ధరల పట్టిక ఆధారంగా విక్రయాలు జరుగుతున్నాయా? లేదా? అని కొనుగోలుదారులను ఆరాతీశారు. బజారులోని రైతులు, వర్తకుల గుర్తింపు కార్డులను పరిశీలించారు. రైతుబజారు ప్రధాన గేటు నుంచి బజారులోకి వెళ్లే రహదారిని ఆక్రమించి విక్రయాలు చేపట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబజారులోనికి వచ్చిపోయే కొనుగోలుదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఎస్టేట్ అధికారిని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా బజారులో విక్రయాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సామాజిక భవనం ప్రారంభం


సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ఎన్.ఎ.డి.జంక్షన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బుచ్చిరాజుపాలెం పైడిమాంబకాలనీ రజకవీధిలో రూ.19.9 లక్షలతో చేపట్టిన సామాజిక భవనాన్ని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జీవీఎంసీ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే గణబాబు, కార్పొరేటర్ బొమ్మిడి రమణలను సత్కరించారు. నాయకులు శరగడం అరుణ్‌కుమార్, ఎలమంచిలి ప్రసాద్, జగన్, మాణిక్యం పాల్గొన్నారు.

అప్పన్న ఆలయానికి కాలినడకన అయ్యప్ప బృందం


సింహాచలం కొండకు కాలినడకన వెళుతున్న అయ్యప్ప పీఠం బృందసభ్యులు

వేపగుంట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామిని కొలిచే మాలధారులు శబరిమల వెళ్లడానికి ముందు సింహాచలేశుని కాలినడకన వెళ్లి దర్శించుకోవడం ఆనవాయితీ. ఆర్.ఆర్.వి.పురంలోని పవర్‌ఆఫీస్ అయ్యప్ప పీఠం బృందం సభ్యులు ఆదివారం మరోసారి తమ ఆనవాయితీని కొనసాగించారు. పవర్ ఆఫీస్ పీఠం నుంచి సింహాచలం కొండకు కాలినడకన అయ్యప్ప గీతాలు, శరణుఘోష, భక్తిగీతాలాపన చేసుకుంటూ ముందుకు సాగారు. ఇక్కడి పీఠం సభ్యులు ఏటా కాలినడకన సింహాచలం వెళ్లటం ఆనవాయితీగా పెట్టుకున్నారు. 28న మహా అన్నదానం నిర్వహిస్తామని తెలియజేశారు. మాలధారులు విశేష సంఖ్యలో పాల్గొని తమ మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీకాంత్ పైడిరాజు, పొట్టి శ్రీను, రాంబాబు, సాయిరామ్ చెక్క శ్రీను, నర్సింగరావు, కృష్ణారెడ్డి, నగేష్ పీఠం స్వాములు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ మ్యాగజైన్‌కు గుర్తింపు

వేపగుంట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నాయుడు తోట సాయిమాధవనగర్‌లో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి మరోమారు జాతీయస్థాయిలో పీఆర్ఎస్ఐ అవార్డు దక్కించుకుంది. మ్యాగజైన్ విభాగంలో నెలవారీ విడుదల చేసే విజనరీ ఇన్‌సైట్స్-2025 సంవత్సరానికి ద్వితీయ బహుమతి వచ్చినట్లు పీఆర్ఎస్ఐ ఛైర్మన్ డాక్టర్ అజీత్ పాఠక్ ఆదివారం ఢిల్లీలో ప్రకటించారు. శంకర్ ఫౌండేషన్ అందించే నెలవారీ మ్యాగజైన్‌లో ఉండే కథనాలు, పేజ్‌మేకింగ్, ఫొటోలకు అవార్డు దక్కిందని ఎడిటర్ కె.బంగార్రాజు తెలిపారు. డిసెంబరులో జరిగే సమావేశంలో దీన్ని అందజేస్తారు. బంగార్రాజును రాందాస్ నేతృత్వంలోని ట్రస్టీల బోర్డు, మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణకుమార్, ఎ.ప్రసన్నకుమార్, జీఎం రాధాకృష్ణ తదితరులు అభినందించారు.

శిష్టకరణాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే పల్లా


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వేదికపై శిష్టకరణాల సంఘం ప్రతినిధులు

శ్రీనగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : శిష్టకరణాలందరూ ఐక్యతతో ముందుకు సాగితేనే సమస్యలను పరిష్కరించుకోవచ్చని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, శిష్టకరణ రాష్ట్ర అధ్యక్షుడు అక్కుమహంతి రాజా అన్నారు. శ్రీనగర్‌లో ఆదివారం గాజువాక శిష్టకరణ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ శిష్టకరణ కమ్యూనిటీకి ఓబీసీలో చేర్చేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రభుత్వపరంగా చేయూత ఇస్తామనీ హామీ ఇచ్చారు. సామాజిక భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని అతి త్వరలో మంజూరు చేయిస్తాననీ అన్నారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ఎన్నికైన వారికి పల్లా శుభాకాంక్షలు తెలిపారు. శిష్టకరణ రాష్ట్ర అధ్యక్షుడు అక్కుమహంతి రాజా మాట్లాడుతూ ఎవరైనా ఐకమత్యంతో ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఉదయం బంధుమిత్రులు పరిచయ కార్యక్రమాలు, పిల్లల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం భోజనాలు తర్వాత వివిధ పోటీల్లో పాల్గొన్న వారికి, విజేతలకు బహుమతులు అందజేశారు. సుమారు 500 కుటుంబాలకు చెందిన వారంతా పాల్గొన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డి. ఆదినారాయణ, డాక్టర్ కేవీఎస్ కల్యాణ్‌లు, ఎస్.వేంకటేశ్వరరావు, బాసంగి తిరుపతిరావు,బలివాడ సత్యారావు, ప్రతాపరావు శ్రీనివాసరావు, కెగౌరీ ప్రసాద్,విజయ, విజయలక్ష్మి, ప్రసాద్,సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగితే ఉత్తమ ఫలితాలు

గాజువాక, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగితే ఉత్తమ ఫలితాలు వస్తాయని, తద్వారా సమాజానికి సేవ చేయాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జి.షణ్ముఖరావు అన్నారు. గాజువాక కోర్టులో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఉద్దేశించిన సమన్యాయం, సామాజిక న్యాయం, అందరికీ న్యాయం, విద్యార్థులు సెల్‌ఫోన్ వాడటం వల్ల కలిగే అనర్థాలు, డ్రైవింగ్ చట్టంపై వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రెండు కిలోల గంజాయితో ఇద్దరి అరెస్టు

కూర్మన్నపాలెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : దువ్వాడ సీఐ కె.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళపాలెం వద్ద ఆదివారం సాయంత్రం తనిఖీలు చేపట్టిన పోలీసులు ఇరువురి నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా వున్నాయి. జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడికి చెందిన కాండ్రేగుల ఓంకార్ (28), దిండేటి సందీప్ (28)లు గంజాయిని తీసుకొని వస్తుండగా, మంగళపాలెం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని నిందుతులను అరెస్టు చేశారు.

తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

కూర్మన్నపాలెం,నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : గత నెల రోజులు క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలికను ఆదివారం దువ్వాడ పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. దువ్వాడ సీఐ కె.మల్లేశ్వరరావు తెలిపిన వివరాలిలా వున్నాయి. అగనంపూడికి చెందిన బాలిక గత నెల అక్టోబరు 17న ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె తల్లిదండ్రులు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో ఆ బాలిక ఆరిలోవ ప్రాంతంలో ఉందని కనుగొన్నారు. ఆమె ఆచూకీని తెలుసుకున్న పోలీసులుఆదివారం ఆమెను తల్లిదండ్రుల వద్దకు చేర్చారు.

స్టీల్‌ప్లాంటును పరిరక్షించుకోవాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ అయోధ్యరామ్


దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ ప్రతినిధులు

సిరిపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : స్టీల్‌ప్లాంటు పరిరక్షణ కోసమని చేపట్టే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ అయోధ్యరామ్ పిలుపునిచ్చారు. స్టీల్ ప్లాంటును కాపాడుకునే ఉద్దేశంతో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆదివారం పలువురు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు తులసీచందు దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి తలమానికంగా నిలిచిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిర్వీర్యం చేసేలా పాలకులు వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు. అయోధ్యరామ్ మాట్లాడుతూ కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించేలా యాజమాన్యం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు అన్నివర్గాలు సహకరించాలని కోరారు. దీక్షలో పలువురు మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సందడిగా యారాడ బీచ్



మల్కాపురం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ముగియడంతో యారాడ బీచ్ పర్యాటకులతో సందడిగా మారింది. ఉదయం సమయంలో సందర్శకులు అంతగా లేనప్పటికీ సాయంత్రం నాలుగు గంటల తరువాత యారాడ సముద్ర తీరానికి తండోపతండాలుగా తరలివచ్చారు. జనం ఎక్కువగా రావడంతో బీచ్ పరిసర ప్రాంతాలు రద్దీగా కనిపించాయి. అ లాగే అక్కడే ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ సందర్శకులతో కిటకిటలాడాయి. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా గుర్తించిన స్థలంలోనే జనం ఎక్కువగా ఉన్నారు. ఇక్కడ అంతగా సౌకర్యాలు లేనప్పటికీ జన తాకిడి మాత్రం అధికంగానే ఉంది.